# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 60 | విశాఖపట్నం | 30-11-2025 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 60 | VISAKHAPATNAM | 30-11-2025 SUNDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934









## ప్రభుత్వ అధికారులు కను సన్నల్లో ఇసుక రీచ్‌లు

## అనాధరైజర్‌గా ఇసుక వేలం పాటలు

## దేవరాపల్లి మండలంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

## ఉచిత ఇసుక పేరుతో దోపిడీ?

## ఇసుక అక్రమాలకు అడ్డా దేవరాపల్లి మండలం



**(పతాకం మేజర్ న్యూస్)**

ఉచిత ఇసుక పేరుతో అక్రమార్కులు లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ జేబులో నింపుకుంటున్న సంఘటన అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలంలో చోటు చేసుకుంది. ఈ ఎమ్మెల్యేకి తెలియకుండా జరుగుతుందా? అంటే లేదు ఎమ్మెల్యే కను సన్నుల్లో జరిగిపోతున్నాయి అంట. ఎప్పుడు లేనంతగా ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారంట. కనివిని ఎరిగిన రీతిలో మాడుగుల నియోజకవర్గంలో అక్రమ అధికారులు, రాజకీయ నాయకులు కనుసన్నుల్లోనే జరిగిపోతుంది అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకన్న అన్నారు. శనివారం అక్రమ ఇసుక ర్యాంపులను పరిశీలించిన అనంతరం వెంకన్న మాట్లాడుతూ దేవరాపల్లి మండలంలోని రాజకీయ నేతల అండ దండలతో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పూట ఇసుకను జెసిబిలతో తీసి, పగట పూట ట్రాక్టర్లు ద్వారా దర్జాగా తరలించకు పోయి విక్రయిస్తూన్నారని తెలిపారు. మండలంలోని తేనుగుబూడి తామరబ్బా,వెంకటరాజుపురం తిమిరం, వేచలం,బోయిల కింతాడ గ్రామాలతో పాటుజజ మరి కొన్ని గ్రామాలు శారదా నది పరి వాహ ప్రాంతంలో ఉండటం వల్ల తరచూ ఇక్కడ ఇసుక లభిస్తుందని తెలిపారు. మొంథా తుపాను వల్ల రైవాడ గేట్లు తెరవడంతో శారదా నదిలో ఇసుక కుప్పలు తెప్పలుగా వచ్చి చేరిందన్నారు. ఇదే అదునుగా కొంత మంది ఇసుక మాఫియా పోషిస్తున్న మాఫియా దొంగలు లక్షలాది రూపాయలకు వేలం పాటలు నిర్వహించి ప్రభుత్వానికి రావలసిన సొమ్మును ఇసుక అక్రమంగా కాజేసి తరలిస్తున్నారని సిపిఎం నాయకులు తెలిపారు.అయితే ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా వ్యాపారం సాగిస్తున్న.. పోలీసు రెవిన్యూ అధికారులకు తెలిసిన చూసి చూడనట్ల వదిలేస్తుంటంతో అక్రమార్కులు భయం లేకుండా దర్జాగా ర్యాంపులను వేసి మరి ట్రాక్టర్లు ద్వారా ఇసుకను తరలించికుపోతూ.. కొన్ని ట్రాక్టర్లు అయితే వాటికీ కావలసిన కాగితాలు లేకపోయిన మరియు డ్రైవర్లుకు లైసెన్సులు లేకపోయిన విచ్చలవిడిగా తరలించి పోతున్నారు. ఇది అత్యంత ప్రమాదంకరంగా ఉందని అన్నారు. అయితే ఇసుక రీచ్‌లు స్థానిక రెవెన్యూ మరియు పోలీసులు కనుసన్నల్లో జరగడం విడ్డూరంగా ఉంది అని తెలిపారు. దీంతో ఇసుక వ్యాపారులు ఎవరు వచ్చిన ఏమి చేయలేరని ఆలోచనలో ఉన్నారంట .స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ పోలిసులకు, రెవెన్యూ సచివాలయం ఉద్యోగుల సైతం అదేశాలు ఇచ్చామని, దీన్ని ప్రజలు కూడా బయటుకు ఇసుక వెళ్ళకుండా చూడాలని చెప్పినా సరే ఇసుక మాఫియా మొత్తం వ్యవహారం ఎమ్మెల్యే తెలియకుండా జరుగుతుందా? అని సిపిఎం నాయకులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసి వాగులు వంకలు నదీ ప్రాంతాల్లో భారీ గుంతలు నదులపై బ్రిడ్జిలు కూలిపోతున్న పరిస్థితులు ప్రమాద భరితంగా ఉన్నప్పటికీ అధికారులు స్పందించక పోవడం అన్యాయమన్నారు. కొన్ని చోట్ల నదుల ఒడ్డున ఉన్న పెద్ద పెద్ద చెట్లను సైతం తొలగించి జెసిబి తో రహదారులు ఏర్పాటు చేసి ఇసుకను రోజు పదులకొద్ది ట్రాక్టర్ల ద్వారా తరలించకపోయి విక్రయిస్తున్నారని తెలిపారు. నదులు నుండి ఇసుక ఒడ్డుకు తీసుకు వచ్చి కుప్పలుగా వేసి..రాత్రి పూట లారిలతో సైతం విక్రయిస్తున్నారన్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ లోడ్‌కు రూ.2500 వరకు నది పరివాహక ప్రాంతంలో విక్రయిస్తున్నారని అది ఇతర ప్రాంతాలకు తరలించి మూడు వేల నుండి 4 వేల వరకు టాక్టర్ లోడ్ అమ్ముకుంటారని తెలుసింది.

సామాన్యుడికి ఉచితంగా ఇసుక అందించాలని ప్రభుత్వం చెబుతుంటే అదే సామాన్యుడు ఇసుకను కొనుక్కోలేని పరిస్థితి ప్రస్తుతం దేవరాపల్లి మండలం చుట్టు ప్రక్కల గ్రామాల్లో నెలకుందని తెలిపారు.

పట్టపగలు దేవరాపల్లి నాలుగు రోడ్లు మధ్యనుండి బహిరంగగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకుపోతున్న పట్టించు కోకపోవడం చూస్తుంటే అధికారులు ప్రజా ప్రతినిధులు అక్రమార్కులకు ఏవిధంగా సహకరిస్తున్నారో దీని బట్టే అర్థమవుతుందని అన్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేదంటే సోమవారం జిల్లా కలెక్టర్ వారికి పిజిఆర్‌ఎస్‌లో పిర్యాదు చేసి విజిలెన్స్ అదికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతామని వెంకన్న స్పష్టం చేశారు.



### కఠిన చర్యలు తీసుకుంటాం

**దేవరాపల్లి మండల డిప్యూటీ తాసిల్దారు అప్పారావు**

ఇసుక విషయంలో కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గారి ఆదేశాలను పాటిస్తూ నది ప్రవాహిక ప్రాంతంలో ఉన్న గ్రామాల్లో ప్రతి గ్రామానికి అయిదురు కమిటీని వేసి ఇసుక అక్రమంగా తవ్విన, అమ్మిన, బయటికి పంపించిన, సాయంత్రం 5గంటలు తర్వాత నదిలోకి ట్రాక్టర్, క్రేన్ మరియు లారీలు కానీ పంపినట్టు సమాచారం వస్తే వెంటనే చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులకి వెనకకు తగ్గకుండా బళ్ళు అన్ని సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని పతాకం న్యూస్ తో డిప్యూటీ తాసిల్దార్ అన్నారు

### క్రిమినల్ కేసులు పెడతాం

**ఎస్ఐ వి. సత్యనారాయణ**

అసాంఘిక కార్యకలాపాలు, ఇసుకనుఅక్రమంగా తరలిస్తున్నట్టు.. రాత్రిపూట ఇసుకను తీసుకెళ్లినట్టు తప్పకుండా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాక్టర్లు గాని, లారీలు గానీ ఇసుకను అక్రమంగా తరలించినట్టు మా దృష్టికి వచ్చిన వెంటనే సీజ్ చేసి, కేసులు పెడతామని ఎస్సై వి. సత్యనారాయణ పతాకం న్యూస్‌తో అన్నారు.



### ఎమ్మెల్యే కనుసన్నల్లోనే ఇసుక అక్రమ రవాణా

**సీపీఎం నాయకులు వెంకన్న**

ఇసుక అక్రమ రవాణాపై సీపీఎం నాయకులు వెంకన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కనుసన్నుల్లోనే ఇసుక అక్రమాలు జరుగుతున్నా.. ఎమ్మెల్యే తనకేమీ పట్ట నట్లు వ్యవహరించడం అనేక అనుమానాలకు తావి స్తోందన్నారు. ఇసుక అక్రమార్కులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు, పోలీసులు ముడుపులు తీసుకొని ఇసుక అక్రమార్కులను వది లేస్తున్నారన్నారు. ఇసుక మాఫియాను అడ్డుకోవాలన్నారు.



పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## చెలగాటం!

'వైద్యం వ్యాపారం కాకూడదు. అది మానవ సంక్షేమానికి పునాది కావాలి'.. 'ప్రతి మెడిసిన్ మనిషి కోసం తయారు కావాలి. కానీ మనుషులను బలితీసుకోవద్దు'%% మెడికల్ ఎథిక్స్‌లో భాగంగా ప్రముఖ అంతర్జాతీయ వైద్య నిపుణులు చేసే వ్యాఖ్యలివి. కానీ, ప్రపంచ వ్యాప్తంగా దీనికి పూర్తి విరుద్ధంగా జరుగుతోంది. ఇటీవల కరీంనగర్‌లో వెలుగు చూసిన ఘటన తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలను తీవ్ర ఆందోళనలోకి నెట్టింది. వైద్య శిబిరాల పేరుతో మెడికల్ క్లినికల్ ట్రయల్స్ మాఫియా అమాయకులను టార్గెట్‌గా చేసుకొని ప్రయోగాలు చేస్తూ.. వారి ప్రాణాలతో చెలగాటమాడుతుండడం ఆందోళనకు గురి చేస్తోంది. ఇలాంటి వాటిని నియంత్రించడంలో డీసీజీఐ వంటి సంస్థలు విఫల మవుతున్నాయి. ఏదైనా ఔషధానికి సంబంధించి ట్రయల్స్‌ను ముందుగా జంతువులపై చేస్తారు. అక్కడ సక్సెస్ అయితే%% తర్వాత తగిన పరిహార హామీతో, రోగి అంగీకారాన్ని తీసుకొని కఠిన నిబంధనలను అనుసరించి మనుషులపై చేస్తారు. అయితే అలాంటిదేమీ చేయకుండానే వైద్య శిబిరాలు, ఆర్థిక సాయం వంటి వాటితో మెడికల్ మాఫియా పేదలను టార్గెట్‌గా చేసుకొని డైరెక్ట్‌గా మనుషులపైనే ఔషధ ప్రయోగాలను అక్రమంగా, రహస్యంగా చేస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో కరీంనగర్ లోని కొత్తపల్లికి చెందిన కొందరు యువకులు ఔషధ ప్రయోగాల్లో పాల్గొని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అందులో ఒకరు మతి స్థిమితం కోల్పోయినట్టు అతడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇది 2017లో సంచలనం సృష్టించింది. తాజాగా ఓ వ్యక్తి తనపై ఔషధ ప్రయోగాలు చేశారని పోలీసులను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. ఇంకా వెలుగులోకి రాని ఘటనలు ఎన్నో ఉంటాయనే చర్చ ఉన్నది. క్లినికల్ ట్రయల్స్ ద్వారా ఔషధాలు, టీకాలు కనుగొనడం మానవాళికి మేలు చేసినా, నైతిక నియమాలు పాటించకుండా చేసిన ప్రయోగాలు ఎంతో ప్రాణనష్టాన్ని, వైకల్యాలను మిగిల్చాయి. 2006లో లండన్‌లో ఆరుగురు ఆరోగ్యకరమైన వాలంటీర్లకు యాంటీబాడీ డ్రగ్ ఇచ్చిన కొన్ని నిమిషాల్లోనే వారి రోగనిరోధక వ్యవస్థను నాశనం అయింది. వీరంతా బతికినా, తీవ్రమైన శారీరక వైకల్యం, అవయవాల వైఫల్యానికి గురయ్యారు. 2016లో ఫ్రాన్స్‌లో జరిగిన న్యూరో డిజార్డర్ డ్రగ్ ట్రయల్‌లో ఆరుగురు వాలంటీర్లలో ఒకరు మరణించగా, మిగిలిన ఐదుగురూ మెదడు సంబంధిత రోగాలకు గురయ్యారు. ఇలా ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది వేలాది మంది మరణిస్తూనే ఉన్నారు. భారతదేశం గ్లోబల్ క్లినికల్ ట్రయల్స్ రాజధానిగా మారుతున్నదనే ఆందోళన ఉంది. తక్కువ ఖర్చు, అధిక సంఖ్యలో పేద జనాభా, తగినంత అవగాహన లేమి దీనికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్ సీఓ) డేటా ప్రకారం 2021 నుంచి 2025 జులై వరకు దేశవ్యాప్తంగా 1,705 మంది క్లినికల్ ట్రయల్స్‌లో మరణించారు. ఏడువేల మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురికాగా, చాలా మంది శాశ్వత వికలాంగులుగా మారారు. 2005 నుంచి 2012 మధ్య కాలంలో 2600 మందికి పైగా మరణించారు. సుమారు 12 వేల మంది తీవ్రమైన దుష్ప్రభావాలకు గురయ్యారు. వీటిలో 80 మరణాలు, 500కు పైగా తీవ్ర దుష్ప్రభావాలు నేరుగా మనవిషులపై ఔషధాలు ప్రయోగించడం కారణంగానే జరిగాయని తేలింది. 2005-2013 వరకు 2644 మంది మరణించగా, ఇందులో 17 మందికి మాత్రమే పరిహారం అందింది. 2010లో గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 24 వేల మంది బాలికలపై హెచ్‌పీవీ వ్యాక్సిన్ ట్రయల్స్ జరగ్గా.. ఏడుగురు మరణించడం తీవ్రవివాదాన్ని సృష్టిం చింది. తల్లిదండ్రుల నుంచి సమ్మతి లేకుండా, నైతిక నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. అక్రమ క్లినికల్ ట్రయల్స్ ప్రాణాలను బలి తీసుకోవడం, వైకల్యాలను మిగల్చడం మాత్రమే కాకుండా.. సమాజంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతాయి. పేద, సాధారణ ప్రజలు వైద్యం చేయించు కోవడానికి కూడా భయపడే పరి స్థితి వస్తుంది. వైద్యులు, ఆస్పత్రులపై నమ్మకం పోతుంది. సరి కొత్త ఔషధాలు, చికిత్సలు మానవాళికి అవసరం. కానీ వాటి కోసం చేసే ప్రయోగాలు నైతిక నియమాలు, మానవ హ క్కుల పరిధిలోనే జరగాలి. అమాయకుల ప్రాణాలను పణం గా పెట్టి సంపాదించే లాభాల కంటే మానవత్వం, భద్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. అక్రమాలకు పాల్పడే మెడికల్ మాఫియాను కఠినంగా శిక్షించడం, క్లినియర్ ట్రయల్స్ నియంత్రణను మరింత పటిష్టం చేయడం తక్షణ కర్తవ్యం.

## శ్రీలంకలో 'దిత్వా' తుపాను బీభత్సం..
# 123 మంది మృతి



**శ్రీలంక:** శ్రీలంకను 'దిత్వా' తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను కారణంగా సంభవించిన భారీ వర్షాలు, వరదలతో ఇప్పటివరకు 123 మంది మరణించగా, మరో 130 మంది గల్లంతయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఇళ్లు ధ్వంసం కావడంతో సుమారు 43,995 మందిని ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు తరలించినట్టు డీఎంసీ డైరెక్టర్ జనరల్ సంపత్ కొటువెగోడ తెలిపారు. తుపాను శ్రీలంక తీరం నుంచి భారత్ వైపు కదులుతున్నప్పటికీ, దేశంలో తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా రాజధాని కొలంబో గుండా ప్రవహించే కెలని నది ఉప్పొంగడంతో నదీ తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. శుక్రవారం సాయంత్రమే ఈ నది ప్రమాదకర స్థాయికి చేరడంతో వందల మందిని తాత్కాలిక శిబిరాలకు పంపించారు. "సాయుధ బలగాల సహాయంతో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి" అని కొటువెగోడ మీడియాకు వివరించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో శ్రీలంకకు అండగా నిలిచేందుకు భారత్ ముందుకొచ్చింది. బాధితుల కోసం ఇప్పటికే విమానంలో సహాయ సామగ్రిని పంపింది. శ్రీలంకలో ప్రాణనష్టం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. అవసరమైతే మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన 'ఎక్స్' వేదికగా హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా సహాయక చర్యల్లో సైన్యాన్ని కూడా రంగంలోకి దించారు. హెలికాప్టర్లు, బోట్ల ద్వారా వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడుతున్నారు. 2016లో సంభవించిన వరదల కన్నా ఈసారి పరిస్థితి తీవ్రంగా ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

## తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరణ



**అడ్డతీగల, పతాకం న్యూస్:** అడ్డతీగల మండలం ధాన్యంపాలెం గ్రామంలో జరుగుచున్న పారిశుధ్య పనులను ఎంపీడీవో ఎవివి కుమార్ శనివారం పర్యవేక్షించారు. ఆ గ్రామంలో ఉన్న కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ను ప్రతి ఇంటిని సందర్శించి తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరించి ఇంటింటికి ప్రతిరోజు వస్తున్న చెత్త సేకరించి ట్రై సైకిల్ యందు వేయవలసినదిగా ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా సి ఆర్ పి కి ఆదేశించారు. తదనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు . షెడ్డు లో కరెంట్ సదుపాయం, బోరు మరియు చెత్తనుండి సంపద తయారీ కేంద్రం బోర్డు లేదు. ప్రభుత్వం ఈ షెడ్ ల వాడుక నిమిత్తం దృష్టి కేంద్రీకరించింది. వెంటనే బోరు, కరెంట్, బోర్డు వెంటనే 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఖర్చు చేసి 10 రోజులలో పూర్తి చేసి సంబంధిత షెడ్డు ను వాడుకలోకి తీసుకురావలసినదిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

## రెండో విడత అమరావతి భూసేకరణ
## చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని కోసం రెండో విడత భూసేకరణ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇది రియల్ ఎస్టేట్ మాఫియాను తలపిస్తోందని ఆరోపించారు. "మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె కావాలా?" అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. తొలి విడతలో ప్రభుత్వ భూములతో కలిపి 54 వేల ఎకరాల్లో అభివృద్ధి జరిగిపోయిందని చంద్రబాబు భ్రమల్లో ఉన్నారు. రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఒక్క కిలోమీటర్ నిర్మాణం కూడా జరగలేదని, ఐకానిక్ భవనాల ఊసే లేదని విమర్శించారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా మరో 16 వేల ఎకరాలు ఎందుకని నిలదీశారు. అదానీ, అంబానీలకు బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. దేశంలోని అతిపెద్ద విమానాశ్రయాలు, అంతర్జాతీయ క్రీడా నగరాలతో పోలుస్తూ అమరావతికి వేల ఎకరాలు ఎందుకని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. ముంబై విమానాశ్రయానికి 1850 ఎకరాలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 2200 ఎకరాలు సరిపోయినప్పుడు, అమరావతికి 5 వేల ఎకరాలు అవసరమా అని అడిగారు. బీజింగ్, లండన్ ఒలింపిక్స్ స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల్లోనే ఉండగా, ఇక్కడ 2500 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. రాజధాని భూములపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. రెండో విడత భూసేకరణను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం విభజన హామీలో భాగమని, అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రానికి వచ్చినప్పుడు నిధులు అడగకుండా శాలువాలు కప్పి సన్మానాలు చేయడం ఏంటని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.

## దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం మంత్రి అనిత సమీక్ష



**అమరావతి, పతాకం న్యూస్ :** నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం : త్రిసభ్య కమిటీ



**అమరావతి, పతాకం న్యూస్ :** రాజధాని రైతులు లేవనెత్తుతున్న సమస్యలన్నీటినీ పరిష్కరిస్తామని కేంద్ర గ్రామీణాభివఅద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ హామీ ఇచ్చారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన త్రిసభ్య కమిటీ అమరావతిలోని రాయపూడి సి ఆర్ డి ఎ కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో త్రిసభ్య కమిటీ సభ్యులైన పెమ్మసాని చంద్ర శేఖర్, పురపాలక, పట్టణాభివఅద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తోపాటు సి ఆర్ డి ఎ కమిషనర్ కె కన్నబాబు, ఎడిసి చైర్ పర్సన్ డి లక్ష్మీ పార్థ సారధి, గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ శ్రీ వాత్సవ, రైతులు పాల్గన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ సిఎం ఆదేశాల మేరకు రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ రెండున్నర గంటలపాటు సమీక్ష జరిపిందన్నారు. 1280 రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో వీధిపోట్లు, శూల, రోడ్డు పోట్లు సమస్యలు ఉన్నాయని, అయితే వీరిలో 998 మంది ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ లు చేసుకున్నారని చెప్పారు. కేవలం 156 మంది రైతులకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని, వాస్తు ప్రకారం లాటరీ పద్ధతిలో వారికి వేరే చోట ప్లాట్లు కేటాయిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారికి, చేయించుకున్నవారికి తిరిగి ప్రభుత్వం ఖర్చుతో రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పిస్తామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా 10 సెంట్లకు మించి గ్రామ కంఠాలను కేటాయిస్తే వాటిని ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందని చెప్పారు. అలా చేయని పక్షంలో సమస్య పరిష్కారం కాదన్నారు. ప్రత్యేకంగా కొంతమంది అధికారులను నియమించి గ్రామ కంఠాల సర్వేను పగడ్బందీగా నిర్వహిస్తామన్నారు. లంక భూముల రిజిస్ట్రేషన్ కు చర్యలు తీసుకున్నామని, అసైన్డ్ భూముల అంశాన్ని ప్రత్యేకంగా కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ల్యాండ్ పూలింగ్ లో 2,492 ఎకరాల భూములను రైతులు ఇవ్వలేదని, వీటిలో 45 కోర్టు కేసులు ఉండగా, 17 కేసులు విత్ డ్రా అయ్యాయని, 28 కేసులు మాత్రమే ఉన్నాయని పెమ్మసాని చెప్పారు. డిసెంబర్ 10 నాటికి భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చి నిబంధనల ప్రకారం భూములు తీసుకుంటామన్నారు. ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ల్యాండ్ పూలింగ్ లో ఇవ్వని రైతుల భూముల్లో రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించడం జరిగిందని, ఆ భూములను భూ సేకరణ ద్వారా తీసుకోవడానికి సమయం పడుతుందన్నారు. కొద్ది విస్తీర్ణం కలిగిన 3- 4 సెంట్లు ప్లాట్లకు ప్రత్యామ్నాయంగా వేరే చోట ప్లాట్లు ఇస్తామని, పెద్ద రైతులైతే సమస్య పరిష్కారానికి మూడు, నాలుగు నెలలు ఓపిక పట్టాలన్నారు. తొందరగా కావాలంటే పెద్ద ప్లాట్లను ముక్కలుగా విభజించి పక్క గ్రామాల్లో, లేదంటే ఇంకో గ్రామంలో ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయిస్తామన్నారు. 400, 220 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు గురించి చెబుతూ, 400 కెవి విద్యుత్ లైన్ లు రైతుల పొలాల్లో వస్తున్నాయని, ఈ అంశం కోర్టులో ఉందన్నారు. హెల్త్, పెన్షన్ కార్డులలో మార్పులు, మంజూరు, తదితర సమస్యలను ఇంటింటికీ తిరిగి నెలరోజుల్లో పరిష్కరించాలని సి ఆర్ డి ఎ అధికారులకు చెప్పడం జరిగిందన్నారు.

## ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎ.ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపిడిఓ యాదగిరీశ్వరరావు అధ్యక్షతన ధర్మవరం,కాకినాడ లకు చెందిన అంజు కంటి ఆసుపత్రి వారి సహాయ సహకారాలతో ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా అంజు కంటి ఆసుపత్రి సిబ్బంది మాట్లాడుతూ ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు మండల ప్రజలు కంటి సమస్యలపై బాధపడేవారు వచ్చి సిబ్బంది సహాయంతో ఉచితముగా కంప్యూటర్ పై కంటి పరీక్షలు చేయించువచ్చునని తెలిపారు.ఆపరేషన్ అవసరమైనవారికి పూర్తి ఉచితంగా చేయబడునని తెలిపారు.

# గొలుగొండ కస్తూర్బా బాలికల పాఠశాలలో భోజనం ఆలస్యంపై విచారణ జరిపిన ఎంఈఓ




**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలంలో శుక్రవారం రాత్రి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు రాత్రి 11 గంటల వరకు భోజనం అందించకపోవడంపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరిగింది. ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి రాగానే సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని మండల విద్యా అధికారి (ఎమ్ఈఓ) సత్యనారాయణకు జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక విచారణలో ఎమ్ఈఓ సత్యనారాయణ పాఠశాలను శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించి ఎస్.ఓ తో పాటు సిబ్బందిని ప్రశ్నించారు. అధికారుల ఆదేశాల ప్రకారం రాత్రి భోజనం ఆలస్యం కారణాలపై వివరాలు సేకరించి,విద్యార్థులకు భోజనాలు సకాలంలో అందేటట్లు చెయ్యడమే మా మొదటి బాధ్యతని,ఈ ఘటనపై ఎటువంటి పక్షపాతం లేకుండా విచారణ పూర్తి చేసి నివేదిక పై అధికారులకు అందిస్తామని ఎమ్ఈఓ సత్యనారాయణ తెలిపారు. స్థానికులు మరియు తల్లిదండ్రులు ఈ ఆలస్యాన్ని తీవ్రంగా పరిగణించి,పాఠశాల నిర్వహణలో అశ్రద్ధ కారణంగానే రాత్రి భోజనాలు ఆలస్యంగా పెట్టారని ఆరోపిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఎమ్ఈఓ విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

# 760 కిలోల గంజాయి స్వాధీనం



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో నిల్వ ఉంచిన 760 కిలోల గంజాయిని చింతపల్లి సబ్ డివిజన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గంజాయి అక్రమ రవాణాపై ముందస్తు సమాచారం మేరకు చింతపల్లి సిఐ ఎం.వినోద్ బాబు, అన్నవరం ఎస్ఐ జి.వీరబాబు నేతృత్వంలోని పోలీసు బృందాలు వర్తనపల్లిలోని ఓ ఇంటిపై దాడి చేశాయి. 25 బస్తాల్లో నిల్వ ఉంచిన గంజాయిని పట్టుకున్నాయి. దీని విలువ బహిరంగ మార్కెటులో సుమారు రూ.3.80 కోట్లు ఉంటుందని అంచనా వేశాయి. అక్రమ రవాణాలో ఏడుగురు స్మగ్లర్ల ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిలో ఐదుగురిని అరెస్ట్ చేశారు. మిగిలిన ఇద్దరు స్మగ్లర్లు పరారీలో ఉన్నారని చింతపల్లి డివిజన్ అదనపు ఎస్పి నవజ్యోతి మిశ్రా తెలిపారు. వారిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయన్నారు. ఘటనా స్థలంలో గంజాయితో పాటు బలెరో వాహనం, సెల్‌ఫోన్లు, కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం: చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్ :**రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని సూచించారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలూ పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు పలు విషయాలను వెల్లడించారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని సీఎం చంద్రబాబు తెలిపారు. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. పనులు కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలుంటాయన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ ఉందన్నా సీఎం తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచిందన్నారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారని వెల్లడించారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించానన్నారు. మున్సిపాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతుందని తెలిపారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అన్నారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి నగర పరిధి విస్తరిస్తుండటం వల్ల పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు భూముల కేటాయింపుకు స్థలాలు అందుబాటులోకి రానున్నాయి. దీని వల్ల పెట్టుబడులు పెట్టడానికి వ్యాపారవేత్తలు ముందుకొస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలతో పాటు ఉపాధి అవకాశాలు పెరగుతాయని చర్చ జరుగుతుంది. ఈ విధంగా అమరావతిని నవ్యాంధ్ర రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

# శ్రీలంకలో చిక్కుకున్న తెలుగు పర్యాటకులు - ఏపీకి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు




**అమరావతి, పతాకం న్యూస్ :** 'దిత్వా' తుపాను ప్రభావంతో శ్రీలంకలో చిక్కుకున్న తెలుగు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమను భారత్‌కు తీసుకురావాలంటూ ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏడు రోజుల పర్యటన నిమిత్తం 25 మంది తెలుగు ప్రజలు శ్రీలంక వెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏపీ ప్రజలు లోకేశ్‌కు తెలిపారు. తుపాను దృష్ట్యా విమానాలు రద్దు చేసినట్లు పర్యాటకులు లోకేశ్‌కు తెలిపారు. దీంతో కొలంబోలో చిక్కుకున్న తెలుగువారిని ఆంధ్రప్రదేశ్‌కు రప్పించేందుకు విద్య, ఐటీ శాఖ శాఖల మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణ సమన్వయం చేసి, చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. ప్రయాణికులు సురక్షితంగా, త్వరితగతిన స్వదేశానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తన కార్యాలయానికి స్పష్టం చేశారు. తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ నుంచి 25 మంది బృందం కొలంబో వెళ్లింది. వెంటనే స్పందించిన లోకేశ్ చర్యలు చేపట్టారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశ్యం : ఎమ్మెల్యే శిరీషదేవి



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీషదేవి ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నియోజకవర్గంలో గల 11 మండలాల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో రంపచోడవరం కేంద్రంగా నిర్వహించాలని ఆదేశించారని కానీ అన్ని మండలాల వారు కార్యక్రమానికి వచ్చి ఇబ్బందులకు గురవుతారనే ఉద్దేశ్యంతో ఈ శుక్రవారం రాజవొమ్మంగి మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వారానికి ఒక మండలం చప్పున మిగతా మండలాల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 సమస్యలపై అర్జీలు వచ్చాయని వాటిలో చిన్నవైతే వెంటనే పరిష్కరించామని,మిగిలినవి కూడా పరిష్కరించేవిధంగా చూస్తున్నామని తెలిపారు. అదేవిధంగా స్థానిక శాంతి నగర్ లో విద్యుత్ సమస్యతో బాధపడుతూ చాలా కాలంనుండి జీవనం సాగిస్తున్నారు ఆ ప్రాంతవాసులకు పిఎం జుగా పథకం ద్వారా విద్యుత్ సరఫరా నిమిత్తం 22 విద్యుత్ స్తంభాలను వేయించడం జరిగింది అదేవిధంగా మండలంలో మొత్తం 149 స్తంభాలను వేయించడం జరిగింది అని తెలిపారు. అసలు విద్యుత్ సరఫరా ఇవ్వలేని గ్రామాలకు సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ను అందించే ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.కొన్ని గ్రామాలకు ఇప్పటికే సోలార్ విద్యుత్ సరఫరా అందజేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వాసులు ఎవరైనా సరే సమస్యలను తెలపలేకపోవడం జరిగితే వారు ఏ మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగినా అక్కడకు వచ్చి సమస్యలను తెలిపినయెడల తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు.ముఖ్యంగా తెలియజేసేది ఏమిటంటే మన నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందర ఇచ్చిన మాట ప్రకారం రంపచోడవరం కేంద్రంగా చింతూరు,రంపచోడవరం లను కలుపుకొని పోలవరం జిల్లాగా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.మన రంపచోడవరంలోనే అధికారులు ప్రజాప్రతినిధుల నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మరొక్కమారు తెలియజేస్తూ ప్రత్యేక జిల్లాను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రత్యేక కృత్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, ఎఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు,సీనియర్ నాయకుడు గణాల తాతారావ్,మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్,సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్,ఉపాధ్యక్షులు జెట్టి మధు శేఖర్,నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి,తెలుగు యువత నాయకులు అనుదీప్,ఎంపీపీ గోము వెంకటలక్ష్మి,ఎంపిటిసి లు నల్ల సత్తిబాబు,కనిగిరి గంగాదుర్గ,సర్పంచ్ గొల్లపూడి రమణి,కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# రోలుగుంట కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట కస్తూర్బా గాంధీ పాఠశాలలో జి సి డి ఓ జెమిమా అనిల్ మార్గదర్శకత్వంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా కోర్సుల సమన్వయకర్తలు ఎస్. రమేష్ ఎం. సుధాకర్ పాఠశాలకు వచ్చి ఫుడ్ ఫెస్టివల్ను పరిశీలించి, ప్రశంసలు తెలియజేశారు. అదేవిధంగా, రోలుగుంట ఎం ఈ ఓ పి. జగ్గారావు పాఠశాలకి విచ్చేసి, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను సందర్శించి, వివిధ వంటకాలను ఆస్వాదించారు. కస్తూరిబాగాంధీ ప్రిన్సిపల్ తులసి మాట్లాడుతూఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని తెలిపారు.

# సీలేరు పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**జీకే వీధి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా జీకేవీధి మండలం సీలేరు గ్రామంలో రామాలయం స్టేజీ వద్ద మైత్రి మూవీ మేకర్స్ మరియు సీలేరు పోలీస్ ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరమును ప్రముఖ సినీ నటుడు, నిర్మాత, డబ్బింగ్ ఆర్టిస్ట్, డైలాగ్ డెలివరీ కింగ్ హీరో సాయి కుమార్ లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ వైద్య శిబిరం లో సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లా కామ్యునికబూల్ నాన్ కామ్యూనకబల్ డిస్సేజ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పసుపులేటి నారాయణరావు, జిల్లా సికిల్ సెల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కోట్ని బాబ్జీ, జి.స్మృతి గైనిక్ ప్రసూతి వైద్య నిపుణులు,డాక్టర్ మణికంఠ చిల్డ్రన్ స్పెషలిస్ట్, ఏ.పి. జెన్‌– కో – భవ్య హెల్త్ సర్వీసెస్ డాక్టర్ ఆకాష్, డాక్టర్అనూష ఆప్తమాలజీ డాక్టర్ చంద్రశేఖర్ ఏరియా ఆసుపత్రి డెంటల్ డాక్టర్ మరియు సీలేరు గవర్నమెంట్ హోమియో వైద్యాధికారిణి డాక్టర్ సృజన రాయ్ పాల్గొన్నారు. 288 మంది ఈ శిబిరంలో సేవలు పొందారు. ల్యాబ్ టెక్నీషియన్ వంజరి శివ, భవ్య హెల్త్ సర్వీసెస్ ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణ,రామారావు, హెల్త్ సెక్రటరీ లు మర్రి.గౌరమ్మ, సెగ్గె.రమణ కుమారి, కె విశ్వనాథ కుమారి, ఆశా కార్యకర్తలు మరియు సిహెచ్ డబ్ల్యు లు వైద్యసేవలు అందించారు. జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, సీలేరు సబ్ ఇన్స్పెక్టర్ యమ్.డి. యాసిన్, యన్.త్రినాధ్ హెల్త్ సూపర్ వైజర్ పబ్లిక్ హెల్త్ నర్స్ బత్తుల.రాణి, హెల్త్ సెక్రటరీ లను ఆశా కార్యకర్తలను ఈ శిబిరానికి వచ్చిన పేషెంట్ లకు అందిస్తున్న సేవల విధానాన్ని పర్యవేక్షించారు. వైద్య శిబిరానికి హాజరైన పేషెంట్ లకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.

# డిప్యూటీ మేయర్ చొరవతో గంగవరంలో విద్యుత్ దీపాల వెలుగులు



**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక నియోజవర్గం 64 వ వార్డు గంగవరం లో వీధి దీపాలు వెలిగేలా డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి చొరవ తీసుకున్నారు. పలు వీధులలో వీధి దీపాలు వెలగడం లేదని దాంతో రాత్రి వేళల్లో పిల్లలు, విద్యార్థులు, మహిళలు రాకపోకలు సాధించేందుకు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని కంబాల ధనరాజు 64 వార్డ్ ప్రెసిడెంట్, విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్యకి ఫిర్యాదు చేశారు . ఆయన వెంటనే ఈ విషయాన్ని మహావిశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లిగోవింద రెడ్డి కి తెలిపారు. ఆయన తక్షణమే స్పందించి జీవీఎంసీ విద్యుత్ విభాగం అధికారులతో మాట్లాడారు. వెంటనే విద్యుత్ విభాగం సిబ్బంది గంగవరం చేరుకొని నూతన విద్యుత్ వీధి దీపాలు అమర్చి వెలిగించారు. కొన్నిచోట్ల వైరింగ్ చేసి ఎం సి బి లు కొత్తవి వేశారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ ఎం మహేష్ చేశారు .ఈ కార్యక్రమంలో ధనరాజు అశోక్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూదరాళ్ల పంచాయితీ సమస్యలను పరిశీలించిన గిడ్డి ఈశ్వరి



**కొయ్యూరు, పతాకం న్యూస్:** పాడేరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి దృష్టికి బూదరాళ్ల పంచాయితీలో నెలకొన్న ప్రజా సమస్యలను పంచాయతీ చెందిన కార్యకర్తలు సవిరంగా తెలియజేసారు.నిన్న పాడేరు లో నిర్వహించిన టిడిపి గ్రీవెన్స్ కార్యక్రమంలో బూదరాళ్ల పంచాయితీకి చెందిన ఐదు గ్రామాల గిరిజన ప్రజలు కలిసి తమ వినతిపత్రాలను సమర్పించారు. గ్రామాల్లో స్కూల్స్ అందుబాటులో లేకపోవడం,రహదారి సౌకర్యాలు లేకపోవడం వంటి ప్రధాన సమస్యలను ప్రజలు గిడ్డి ఈశ్వరి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నల్లబెల్లి,చీడిపల్లి,కొత్త వీధి,బీ. సింగవరం,సూదులపాడు వంటి గ్రామాలకు తారురోడ్లు అత్యవసరంగా మంజూరు చేసి నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూదరాళ్ల పంచాయితీ వార్డ్ మెంబర్ సాగిన సంజీవ్, టిడిపి పంచాయితీ అధ్యక్షులు కూనిశెట్టి చందరావుతో పాటు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో అక్రమాలను సహించేది లేదు: మంత్రి సవిత



**అమరావతి, పతాకం న్యూస్:** బిసి సంక్షేమ వసతి గృహాలు, ఎంజెపి గురుకులాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, అక్రమాలకు పాల్పడినా సహించేది లేదని బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు. అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో కడప జిల్లా పులివెందులకు అదనపు బిసి సంక్షేమ అధికారిని సస్పెండ్ చేశామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె అక్రమాలకు పరోక్షంగా సహకరించిన జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారిని కమిషనరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. పులివెందుల అదనపు బిసి సంక్షేమాధికారి బి జ్యోతిపై ఆరోపణలు వెల్లువెత్తాయన్నారు. ఈ నేపథ్యంలో జాయింట్ డైరెక్టరుతో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. ఈ విచారణలో వచ్చిన ఆరోపణలు రుజువు కావడంతో ఆమెను విధుల్లోంచి సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇందుకు పరోక్షంగా సహకరించిన జిల్లా బిసి సంక్షేమాధికారి అంజలిదేవిని విధుల్లోంచి రిలీవ్ చేసి, కమిషనరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన వసతి గృహ సిబ్బంది అక్రమాలకు పాల్పడటం బాధాకరమన్నారు. ఆప్కో, లేపాక్షి, జిసిసి ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడత ఢిల్లీ, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాల్లో వాణిజ్య సముదాయాలను ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు. విజయవాడలోని ఒక హోటల్లో రాష్ట్ర చేనేత, హస్తకళల సలహాదారు సుచిత్ర ఎల్ల, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, కమిషనరు రేఖారాణితో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతిలో వచ్చే నెల 20 నుంచి చేనేత, హస్త కళల ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా లేపాక్షి వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో వచ్చే నెల 8 నుంచి 14వ తేదీ వరకు లేపాక్షి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## పార్వతీపురంలో ట్రాఫిక్ కష్టాలు తీరేనా?



**పార్వతీపురం, పతాకం న్యూస్:** జిల్లా కేంద్రం పార్వతీపురంలో రోజు రోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ప్రధాన రహదారితో పాటు కూడళ్ల వద్ద రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. పట్టణం మధ్య నుంచి బైపాస్ రహదారి ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ కష్టాలు రెట్టింపవుతున్నాయి. ప్రధానంగా భారీ వాహనాల రాకపోకల సమయంలో పాదచారులు, వాహన చోదకులు కష్టాలు ఆ పైవాడికే ఎరుక. తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో జిల్లాకేంద్రవాసులు నరకం చూస్తున్నారు. సుమారు 30 ఏళ్ల కిందట అప్పటి జనాభా ప్రకారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బైపాస్ రహదారి నిర్మించారు. అయితే భవిష్యత్‌లో వాహనాల సంఖ్య పెరిగితే పరిస్థితి ఏమిటన్నది ఇంజనీరింగ్ అధికారులు ఆలోచించలేదు. పక్కనే ఉన్న బొబ్బిలి, సాలూరులో పట్టణాలకు వెలుపల నుంచి బైపాస్ రహదారి ఉండగా పార్వతీపురంలో మాత్రం అందుకు భిన్నంగా నిర్మించారు. పట్టణం మధ్య నుంచి బైపాస్ రహదారి ఉండడంతో పాదచారులు, వాహన చోదకులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. రోజూ ఉదయం 8 గంటల తరువాత పార్వతీపురం రద్దీగా మారుతుంది. చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాది మంది విద్యార్థులు బస్సులు, ప్రైవేట్ వాహనాలపై పాఠశాలలు, కళాశాలలను వస్తుంటారు. అదే సమయంలో పట్టణంలోని ప్రధాన, బైపాస్ రహదారి గుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు భారీ వాహనాలు వెళ్తుంటాయి. దీంతో మిగతా వాహనదారులు, ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుపోవాల్సి వస్తోంది. జిల్లా కేంద్రలోని ఆర్టీసీ కాంప్లెక్స్, సౌందర్య థియేటర్ రోడ్డు, నాలుగు రోడ్లు పాతబస్టాండ్ కూడళ్ల మీదుగా భారీ వాహనాలు రాకపోకలు సాగించే సమయంలోనే ట్రాఫిక్ సమస్య జటిల మవుతోంది. పాతబస్టాండ్ నుంచి బైపాస్ రహదారి మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ వాహనాలను మళ్లిస్తున్నా.. ప్రయోజనం ఉండడం లేదు. ఒక్కోసారి సిగ్నల్ పాయింట్ల వద్ద సాంకేతిక సమస్యలు తలెత్తితే ఇక అంతే సంగతి. ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోవాల్సిందే. ఈ సమయంలో ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు పోలీసులు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది. పక్కా ప్రణాళికతో ముందుకెళ్తేనే జిల్లా కేంద్రవాసులు ట్రాఫిక్ సమస్య నుంచి గట్టెక్కే అవకాశం ఉంది. భవిష్యత్‌లో పట్టణ వెలుపల నుంచి బైపాస్ రహదారిని ఏర్పాటు చేయకపోతే పాదచారులు, వాహనచోదకులు మరిన్ని కష్టాలు పడక తప్పదనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

## ప్రతి ప్రభుత్వ పాఠశాలలో భారత రాజ్యాంగ బోధన జరగాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి

**చింతపల్లి, పతాకం న్యూస్:** చింతపల్లి నందు గల ప్రభుత్వ ఐటిఐ లో స్థానిక ప్రిన్సిపాల్ రమణ ఆధ్వర్యంలో ఆనంద్ మాస్టర్ అధ్యక్షత నా ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు, ముందుగ అంబేద్కర్ ఫోటో కు నివ్వాలి అర్పించి, రాజ్యాంగ చరిత్ర, ఆవిష్కరణ, రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి సిబ్బంది పిల్లలకు వివరించారు తరువాత ఐటిఐ విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ అందరినీ ఆకర్షించింది, సభాపతి గా విష్ణు వర్ధన్, ముఖ్య మంత్రి గా కామేష్, ఉప ముఖ్యమంత్రిగా నాగు, ప్రతిపక్ష నాయకుడిగా నూకరాజు, విద్యాశాఖ మంత్రి గా లోకేష్, ఆర్థిక శాఖ మంత్రి గా అశోక్, హోమ్ మంత్రి గా సౌజన్య, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గా రామలక్ష్మి, పాడేరు ఎమ్మెల్యే గా లోకనాథ్, అరకు ఎమ్మెల్యేగా రాంబాబు , %ఎశ్రీష% గా మనోజ్, రామ్ చరణ్ మొదలగు వారు చాలా చక్కగా వారి పాత్రలో ఇమిడి ప్రసంగాలు చేశారు.

# ప్రకృతి పంటల మేళా ను జయప్రదం చేయండి



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ప్రకృతి వ్యవసాయ రైతుల పంటల మేళా ను జయప్రదం చేయాలని భారతీయ కిసాన్ సంఘం జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం విశాఖపట్నం లోని ఆర్ కె బీచ్ లో కలిసిన విలేఖరులతో ఆయన మాట్లాడారు. డిసెంబర్ నెలలో 4 నుండి 7 వ తేదీ వరకు మేళాను ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్ లో గో ఆధారిత ప్రకృతి రైతులు ఆరవ మేళాను నిర్వహిస్తున్నామన్నారు . మనందరం కలసి ఆర్గానిక్ మేళాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అందరూ ఆర్గానిక్ ఆహారం భుజించి ఆరోగ్యంగా జీవించుదాం అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండిన పంటలను ఆహారంగా తీసుకుందాం, ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతులను ప్రోత్సహించుదాం అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జనార్ధన్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పేరి రామకృష్ణ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, మేడ్ గార్డెనర్ మాధవి, వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్, సంకల్ప, అవని, సత్వా, పాలెం, తులసి ఆర్గానిక్స్ ప్రతినిధులు, ఐటీ ప్రతినిధులు ఎన్ నరేంద్ర, రిషీ తదితర ప్రకృతి రైతులు పాల్గొన్నారు.

## జేఎన్పిసిలో అవగాహన కార్యక్రమం




**పరవాడ, పతాకం న్యూస్:** పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ ఆర్.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జెఎన్పిసీ ఫార్మాసిటీ – రక్షిత్ డ్రగ్స్ కంపెనీలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, జాబ్ ఫ్రాడ్ యాప్స్, లోన్ ఆప్స్, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా అకౌంట్ దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు భద్రతలో భాగంగా హెల్మెట్ వినియోగం, స్పీడ్ కంట్రోల్, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకూడదనే జాగ్రత్తలు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలు గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమం జిఎం (అడ్మిన్) ఎం.పీ. దొర సహకారంతో నిర్వహించబడగా కంపెనీ తరపున లైజనింగ్ మేనేజర్ సీహెచ్.వి. సుధాకర్ రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 150 మంది ఉద్యోగులు పాల్గొని అవగాహన పొందారు.

## విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం సంపాదించడం అభినందనీయం ప్రిన్సిపాల్ విజయ భారతి



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించిన "వెబ్ డెవలప్మెంట్ విత్ పేజెస్" అనే సర్టిఫికెట్ కోర్స్ విజయవంతంగా పూర్తయింది. గత ఐదు రోజులపాటు 50 మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణను హైదరాబాదు నుండి వచ్చిన రిసోర్స్ పర్సన్ జి. వెంకటేష్ ఆధ్వర్యంలో అందించారు.ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి మాట్లాడారు. విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం సంపాదించడం అభినందనీయమని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో ఐటీ పరిజ్ఞానం అత్యంత కీలకమైందని, చాలామంది విద్యార్థులు పొందిన శిక్షణను మరింతగా ఉపయోగించుకొని ఇతర సహ విద్యార్థులకు, భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా మారినప్పుడు విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదగాలని సూచించారు. కోర్స్ ముగింపు కార్యక్రమంలో పీఎం–ఉష కోఆర్డినేటర్ డాక్టర్ వి. రమణ, డాక్టర్ కేజియా, ఐ. రవీంద్రనాయక్, జి. జగదీష్ బాబు, పూర్ణ రావు, జగత్ రాయ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమ రంగురాళ్ళ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి



**అడ్డతీగల, పతాకం న్యూస్:** అడ్డతీగల మండలం దుప్పులపాలెం, మల్లవరం మామిళ్ళ గ్రామాలకు ఆనుకుని ఉన్న తపసికొండ రిజర్వ్డ్ పారెస్ట్ పరిధిలో డూలి క్వారీలో గత కొద్దీ రోజులుగా జోరుగా అక్రమ రంగురాళ్ళ త్రావ్వకాలు జరుగుతున్నాయని వాటిని ప్రోత్సహిస్తూన్న అక్రమ రంగురాళ్ళ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని "ఆదివాసీ సంక్షేమ పరిషత్"(274/16) అల్లూరి జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు డిమాండ్ చేశారు.అటవీని నాశనం చేస్తూ అక్రమ మట్టి త్రావ్వకాలు జరుపుతూ మట్టిని అక్రమంగా తరలిస్తున్న ముఠాలపై చట్టపరమైన చర్యలు తీసుకోని అక్రమ రంగురాళ్ళ త్రావ్వకాలు అరికట్టాలని పారెస్ట్ వారికి పిర్యాదు చేశామని ఆయన తెలిపారు.

## జనవరి 19 నుంచి రథ'సప్తమి' ఉత్సవాలు




**అరసవల్లి, పతాకం న్యూస్:** అరసవల్లిలో శ్రీసూర్య నారాయణస్వామి రథసప్తమి ఉత్సవాలు ఈసారి ఏడు రోజులపాటు నిర్వహించాలి. వచ్చే జనవరి 19 నుంచి 25 వరకు వైభవంగా వేడుకల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించాల'ని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అధికారులను ఆదేశించారు. ఉత్సవాల ఏర్పాటుపై కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. కేంద్రమంత్రి మాట్లాడుతూ.. 'రథసప్తమి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి. భక్తులకు సౌకర్యవంతమైన, సత్వర దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యం కావాలి. దేవస్థానాన్ని, నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి. పండుగ వాతావరణం అనుభూతి పొందాలి. ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాలి. క్యూలైన్ల పై ఒత్తిడి తగ్గించేందుకు ఆన్‌లైన్ టికెట్లు క్యూఆర్ కోడ్ అందుబాటులోకి తీసుకురావాలి. భక్తుల రద్దీని ఏడు రోజులకు విస్తరించేలా ప్రణాళిక సిద్ధం చేయాలి. భద్రత, సౌకర్యాల విషయంలో రాజీలేదు' అని తెలిపారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. 'ఆలయ ప్రాంగణమంతా సీసీ కెమేరాల నిఘా ఉండాలి. ఉచిత లడ్డూతోపాటు కోవా వంటి నాణ్యమైన వైవిద్య ప్రసాదాల పంపిణీపై కూడా దృష్టి సారించాల'ని తెలిపారు. ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి హాజరయ్యే అవకాశం ఉన్నందున.. అందుకు తగిన విధంగా ప్రొటోకాల్, భద్రతా ఏర్పాట్లు చేయాలని రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆహ్వాన పత్రాలు పంపాలని అధికారులు తీర్మానించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. ఏడు రోజుల ఉత్సవాలు నిర్వహణతో జిల్లాకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు వస్తుందని తెలిపారు. ఉత్సవాల ప్రారంభం రోజున సూర్య నమస్కారాలు, శోభాయాత్రతో పాటుగా ఏడు రోజులపాటు రాష్ట్రస్థాయి ఆటలు పోటీలను కూడా నిర్వహించాలని ప్రతిపాదించారు. కార్పొరేషన్ అధికారులు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. శ్రీకాకుళం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని చాటడమే లక్ష్యంగా ఈ సప్తహ సూర్య మహోత్సవం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్వో లక్షణమూర్తి, ఆర్డీవోలు సాయిప్రత్యూష, కృష్ణమూర్తి, గణేష్, డీఎస్పీ వివేకానంద, అరసవల్లి ఈవో ప్రసాదరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టిష్యూ కల్చర్, అరటి సాగుపై రైతులకు అవగాహన సదస్సు



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్:** అఖిలభారత పండ్ల తోటల సమన్వయ పథకం, ట్రైబల్ సబ్ ప్లాన్ పథకం ద్వారా రంపచోడవరం నియోజకవర్గం, గంగవరం మండలం, రాజంపాలెం గ్రామంలో టిష్యూ కల్చర్, అరటి సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం కొవ్వూరు పరిశోధన సహసంచాలకులు డా. డి వెంకటస్వామి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలభారత పండ్ల తోటల సమన్వయ పథకం గురించి ట్రైబల్ సబ్ ప్లాన్ గురించి, రాజంపాలెం గ్రామాన్ని ఈ కార్యక్రమానికి ఎంపిక చేయడానికి గల కారణాల గురించి రైతులకు వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని రైతులు వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. దేవదానం పీహెచ్ఓ, ఐటిడిఏ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఉపయోగపడే విషయాలను వివరించారు, రైతులు ఒకే పంట కాకుండా వివిధ రకాల పంటలను సాగు చేసి లాభాలు పొందాలని అన్నారు. తదుపరి ఎంపిక చేయబడిన రైతులకు ఎకరానికి 1250 టిష్యూ కల్చర్ అరటి మొక్కలను ఎరువులను జీవ రసాయనాలను, ఆర్క బనానా స్పెషల్ మరియు ప్లాస్టిక్ క్రేట్లను పంపిణీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో భాగంగా అరటి మొక్కలను తీసుకొని సాగు చేసి అధిక లాభాలను పొందిన ఇద్దరు రైతులు గంగవరం మండలానికి చెందిన రైతు బాబ్జి, రాజవొమ్మంగి మండలం కింద్ర కాలనీకి చెందిన గంపా నాగరాజు వారి యొక్క అనుభవాలను ఈ అవగాహన కార్యక్రమంలో మిగిలిన రైతులకు వివరించారు. అనంతరం ఆ ఇద్దరి రైతులను ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం కొవ్వూరు వారిచే జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం కొవ్వూరు నుండి డా. ఏ స్నేహలత రాణి, సీనియర్ శాస్త్రవేత్త (తెగుళ్ల విభాగం) డా. వి శివకుమార్, ఉద్యాన విభాగం మల్లు దొర, ఏ ఈ ఓ దామోదర్, స్వర్ణలత, ఎంపీఈవో, ఐటీడీఏ, విహెచ్ఎ వి ఏ ఏ, మరియు వంద మంది రైతులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు జరిమానా విధించిన ఆర్బీఐ




**ముంబై:** ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) భారీ జరిమానా వడ్డించింది. పలు నిబంధనలను ఉల్లంఘించినందుకు బ్యాంకుపై రూ.91 లక్షల జరిమానా విధించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో పాటు మన్నకృష్ణ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు కూడా రూ.3.10 లక్షల ఫైన్ విధించింది.బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్‌లోని పలు సెక్షన్లను హెచ్‌డీఎఫ్‌సీ ఉల్లంఘించినట్లు ఆర్బీఐ పేర్కొంది. ముఖ్యంగా రుణాలపై వడ్డీ రేట్లు, కేవైసీ నిబంధనలు, ఆర్థిక సేవల అవుట్‌సోర్సింగ్ వంటి అంశాలలో ఆర్బీఐ ఆదేశాలను పాటించలేదని తెలిపింది. ఒకే కేటగిరీ రుణాలకు పలు రకాల బెంచ్‌మార్కులను ఉపయోగించినట్లు తనిఖీల్లో తేలింది. అంతేకాకుండా, బ్యాంకుకు చెందిన ఒక అనుబంధ సంస్థ నిబంధనలకు విరుద్ధమైన వ్యాపారాన్ని నిర్వహించినట్లు ఆర్బీఐ గుర్తించింది.మరోవైపు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ అయిన మన్న కృష్ణ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో పాలనాపరమైన లోపాలు ఉన్నట్లు ఆర్బీఐ కనుగొంది. ఆర్బీఐ నుంచి ముందస్తు అనుమతి లేకుండా డైరెక్టర్‌ను నియమించడం ద్వారా యాజమాన్యంలో మార్పులకు కారణమైనందుకు జరిమానా విధించింది. అయితే ఈ జరిమానాలు కేవలం నియంత్రణాపరమైన లోపాలకు సంబంధించినవేనని, వినియోగదారుల లావాదేవీల చెల్లుబాటుపై ఎలాంటి ప్రభావం చూపవని ఆర్బీఐ స్పష్టం చేసింది. కాగా, సెప్టెంబర్‌లో కూడా దుబాయ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అథారిటీ అక్కడి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బ్రాంచ్ కొత్త ఖాతాదారులను చేర్చుకోకుండా నిషేధం విధించిన విషయం తెలిసిందే.

## పెట్రోలు బంకులతో జైళ్లశాఖ బలోపేతం



**కైకలూరు, పతాకం న్యూస్:** పెట్రోలు బంకుల నిర్వహణ వల్ల జైళ్లశాఖ ఆర్థికంగా బలోపేతం అవుతుందని, తద్వారా ఆదాయ వనరులను సమకూరుస్తున్నామని రాష్ట్ర జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అంజనీకుమార్ యాదవ్ అన్నారు. కైకలూరు సబ్‌జైల్ ప్రాంగణం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌పీ పెట్రోలు బంకును ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 23 పెట్రోలు బంకులను జైళ్ల శాఖ ద్వారా ఏర్పాటు చేశామని వీటిని ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాల్లో పెట్రోలు బంకుల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. ఖైదీల్లో నైపుణ్యాభివృద్ధి పెరుగు తుందని సమాజసేవ కేంద్రాలుగా మార్చేందుకు దోహదపడుతుం దన్నారు. జైళ్లలో ఖైదీల శిక్షాకాలంలో ఇలాంటి వాటిపై నైపుణ్యత సాధించి సమాజంలో తిరిగి కలిసిపోవడానికి మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమాలలో జైళ్లశాఖపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఏర్పడుతుందని, పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా సంస్కరణాత్మక సామాజిక సంక్షేమ కార్యక్రమాలు బలపడతాయన్నారు. అనంతరం రూ.1.90 కోట్లతో నిర్మాణం చేసే కైకలూరు సబ్‌జైలును పరిశీలించారు. పనుల నిర్వహణలో కాంట్రాక్టరు టైల్స్ వేయకుండా ఫ్లోరింగ్ చేయడంపై అసహనాన్ని వ్యక్తం చేశారు. టెక్నాలజీ పెరుగుతున్న రోజుల్లో జైళ్ళల్లో కూడా మార్పులు తీసుకువచ్చామని ఫ్లోరింగ్ అంతా టైల్స్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. గుంటూరు రేంజ్ జైళ్లశాఖ డీజీపీ డాక్టర్ వరప్రసాద్, విజయవాడ సబ్‌జైల్ అధికారి ఎన్.శివశంకర్, ఏలూరుజిల్లా జైల్ సూపరింటెండెంట్ స్వామి, మచిలీపట్నం జిల్లా జైల్ సూపరింటెడెంట్ పిల్లా రమేష్, కృష్ణాజిల్లా సబ్‌జైల్ అధికారి ఉమామహేశ్వరరావు, కైకలూరు సబ్‌జైల్ సూపరింటెండెంట్ బొత్స అప్పారావు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన కోసం వాసవ్య మహిళా మండలి చేస్తున్న కృషి అభినందనీయం : ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత



**చింతపల్లి, పతాకం న్యూస్:** బాల్య వివాహాల నిర్మూలన కోసం వాసవ్య మహిళా మండలి చేస్తున్న కృషి అభినందనీయమని స్థానిక ఏ టి డబ్ల్యూ ఓ బలిరెడ్డి జయనాగలక్ష్మి అన్నారు. వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో బాల్యవవాహాలను నిర్మూలిద్దాం ... బాల్యాన్ని రక్షిద్దాం అనే నినాదంతో బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా చేపట్టిన 100 రోజుల కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, అదే క్రమంలో వంగసార ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, కొత్తపాలెం, కృష్ణాపురం గ్రామాలలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులకు బాల్యవివాహాల వలన కలిగే అనర్ధాలు, చట్టపరమైన అంశాలు, బాలికల భవిష్యత్తుపై వాటి ప్రభావం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో బాల్యవివాహ వ్యతిరేక ప్రతిజ్ఞలి చేయించి అవగాహన ర్యాలీలు, కొవ్వొత్తి ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్ మరియు రైటింగ్ ప్యాడ్స్ ను వాసవ్య మహిళా మండలి తరఫున అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు గోవింద, వంగసార పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద రావు, వరలక్ష్మి, ఆయా పాఠశాలల సహెూద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో వాసవ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# బకాయిలు కొండంత! ఇచ్చేది గోరంత!!



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య చదువుతున్న వేలాదిమంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అనేది జీవనాధారం. గత మూడేళ్లుగా స్కాలర్‌షిప్‌లు అరకొరగా విడుదల చేయడంతో 14 లక్షల మంది విద్యార్థులలో అధిక భాగం విద్యార్థులు బతుకులు చిద్రమయ్యాయి. వారిపై తీవ్రమైన ఆర్థిక , మానసిక ఒత్తిడి పెరిగిపోతోంది. ఫీజు రీయింబర్స్మెంట్ అనేది భిక్ష కాదు , ఎంతోమంది విద్యార్థులు పోరాడి సాధించుకున్న హక్కు. ప్రభుత్వ అధికార లెక్కల ప్రకారం 2023 నుండి ఇప్పటి వరకు దాదాపుగా 6,800 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ పెండింగ్ ఉంది. ఈ విష యంలో కూటమి ప్రభుత్వం మరియు గత వైసిపి ప్రభుత్వం ఇద్దరిదీ తప్పు ఉంది. అధికారం నుంచి దిగిపోతున్నాం మాకేంటి అనే ఆలోచనలో వైసీపీ ప్రభుత్వం 3.8 వేల కోట్ల రూపాయలు పెండింగ్ పెడితే , తన యువగళం పాదయాత్రలో విద్యా రంగాన్ని గాడిన పెడతా అని చెప్పిన నారా లోకేష్ నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్టు సంవత్సరం ఆరు నెలల కాలంలో పాత బకాయిలు ఇవ్వకపోగా 3 వేల కోట్ల రూపాయల పెండింగ్ పెట్టారు. డిగ్రీ , ఇంజనీరింగ్ విద్యార్థులకు సాధారణంగా మన రాష్ట్రంలో ఫీజులు లక్షల్లోనే ఉంటున్నాయి. ప్రధానంగా నూతన జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చాక ఎయిడెడ్, ప్రభుత్వ విద్యా సంస్థలు మూతపడి పెద్ద ఎత్తున కళాశాలలు అన్ని కార్పొరేట్ హస్తాల్లోకి వెళ్లిపోయాయి. కాబట్టి ఈ లక్షల రూపాయల ఫీజు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో అవి చెల్లించలేక అప్పులు చేస్తున్నారు. కొన్ని సార్లు ఈ అప్పులు ప్రైవేటు ఫైనాన్స్ వారి వద్ద మరియు లోన్ ఆప్స్ లో తీసుకోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక వైపు హాస్టల్ ఫీజులుతో పాటు మెస్ బిల్లులు , కళాశాలకు ప్రయాణపు ఖర్చులు , పుస్తకాలు , ఎగ్జామ్ ఫీజులు మారుతున్న సమాజంలో పెరిగిన ధరలతో ఆ ఖర్చులన్నీ వారి కుటుంబానికి మోయలేని భారాన్ని ఇస్తున్నది. అనేక మంది ఆ భారాన్ని భరించలేక చదువు మధ్యలోనే ఆపేసే పరిస్థితి. మా ఊరిలో ప్రతీ ఏడాది ఇంటర్మీడియట్ 50 మంది చదివితే ఉన్నత విద్యకు వచ్చేసరికి 10 మంది కూడా ఉండడం లేదు. దీనికి కారణం చదువుకోలేక కాదు చదువు కొనలేక! కళాశాలల్లో ఫీజులు చెల్లించలేకపోవడంతో ఆ కళాశాలలు పరీక్ష హాల్ టికెట్స్ ఆపేసి విద్యార్థులను రోడ్డు మీద పడేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం మీడియా ముందుకు వచ్చి ఎవరూ విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదు అని చెప్తుంది. కానీ ఆ ప్రభుత్వం లోనే భాగస్వాములుగా ఉన్న అశోక గజపతిరాజు గారి మహారాజా కళాశాలలోనే విద్యార్థులపై ఫీజుల కోసం దారుణమైన వేధింపులు జరుగుతున్నాయి.

ఇంత కష్టపడి ఉన్నత విద్య పూర్తయిన తరువాత పూర్తి స్థాయి స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో సర్టిఫికెట్స్ ఇవ్వని పరిస్థితి. ఆ సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో ఉద్యోగాల విషయంలో అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ఎప్పుడూ లేనంతగా నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యార్థుల నుండి తీవ్ర ఆందోళన చవి చూసింది. ఉన్నత విద్య చదివే వారిలో 72.9% మంది వెనకబడిన తరగతులకు చెందిన వారే. ఆర్థికంగా బలం లేకపోవడంతో వారు పడుతున్న కష్టాలలో నుండి తిరుగుబాటు ప్రారంభం అవుతుంది. గతం ప్రభుత్వ పతనం లో విద్యార్థుల పోరాటాలది ముఖ్యమైన పాత్ర అనేది ఎవరు కాదనలేని సత్యం. రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్షిప్స్ కోసం అనేక సార్లు విద్యార్థులు కలెక్టరేట్ ను ముట్టడించి, తమ గళం విప్పారు. ప్రతీ జిల్లాలో వేలాది మంది ఈ పోరాటాల్లో పాల్గొంటున్నారు. ఈ 16 నెలల కాలంలో విజయనగరం జిల్లాలో ఏడుసార్లు విద్యార్థుల ప్రత్యక్ష ఆందోళనకు దిగడం చూస్తుంటే విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అర్థమవుతున్నాయి. ఒక విజయనగరం జిల్లానే కాక విశాఖపట్నం, పార్వతీపురం, ఉభయగోదావరి జిల్లాలు , కర్నూలు ,అనంతపురం ,తిరుపతి ఇలా రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర మంత్రులైన గుమ్మడి సంధ్యారాణి గారు కొండపల్లి శ్రీనివాస్ గార్లను విజయనగరం జడ్పీ హాల్‌లో వేల సంఖ్యలో విద్యార్థులు నిర్బంధించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. జిల్లాలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలను, కలెక్టర్ ,ఎంపీలను కూడా ఆ నిర్బంధంలో చిక్కుకున్నారు. ఆందోళన నుంచి తప్పించుకోవడానికి మంత్రివర్గంలో మాట్లాడతామని చెప్పిన ఇద్దరు మంత్రులు మంత్రివర్గ సమావేశంలో పన్నెత్తుమాట కూడా మాట్లాడకపోవడం విడ్డూరం.

మన రాష్ట్రంలో ఫీ రీయింబర్స్మెంట్ పథకం పథకం 2002-03 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు మొదలైంది. దీనికి ప్రధాన కారణం ఆనాడు ఎస్ఎఫ్ఐతో పాటు పలు విద్యార్థి సంఘాలు చేసిన పోరాటమే. ఇది మొదట ఎస్సి. ఎస్టి, బిసి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2007లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ పథకాన్ని విస్తరించి, అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు 100% రీయింబర్స్మెంట్ కల్పించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు వారి కాలేజీ ఫీజులు, పరీక్ష ఫీజులు మొదలైన ఖర్చులను ప్రభుత్వం ద్వారానే భరించటం ద్వారా ఉన్నత విద్యలో విద్యార్థులకు చేయూత అందించడం. ఫీజు భారం వల్ల విద్యార్థులు విద్యను మద్యలోనే నిలిపివేయకుండా చూడటం, సమానంగా విద్య అవకాశాలు పొందేలా చేయడం ఈ పథకం లక్ష్యం. కానీ ఆ లక్ష్యం ఇప్పటివరకు ఏ ప్రభుత్వ హయాంలోనూ నెరవేరలేదు. ఎందుకంటే అప్పటి నుండి ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వాలన్నీ ఎంత సేపు ప్రచారం చేసుకోవడం తప్ప పూర్తిస్థాయిలో అవసరమైన నిధులను విడుదల చేయలేదు. ప్రభుత్వం మారితే పథకం పేరు మార్చడమే తప్ప పేద , బడుగు , బలహీన వర్గాల విద్యార్దులకు న్యాయం చేయాలనే ఆలోచన లేదు. దీన్ని ఈ మధ్య కాలంలో విద్యార్థులు గమనించి రోడ్డు ఎక్కుతున్నారు. 14 లక్షల మందికి న్యాయం చేయడం కోసం పెట్టిన ఈ పథకం కనీసం 14 వేల మందికి కూడా ఉపయోగపడలేదు. ఒక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి దాదాపుగా 90 వేల రూపాయల వరకు స్కాలర్షిప్ పొందే అవకాశం ఉంది. కానీ ప్రభుత్వం ఆ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో నాలుగు సంవత్సరాలకు గాను దాదాపుగా మూడున్నర లక్షల రూపాయలు కళాశాలకు బాకీ పడుతున్నాడు. ఆ బాకీ చెల్లించలేక సర్టిఫికెట్లు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకు అకడెమిక్ క్యాలెండర్‌తో లింక్ ఉన్న టైమ్‌బౌండ్ షెడ్యూల్‌ను చట్టబద్ధం చేయాలి. జ్ఞానభూమి వంటి పోర్టల్స్‌లో ప్రతి విద్యార్థికి తన అప్లికేషన్, బిల్లు ప్రాసెసింగ్, రిలీజ్ స్టేజీల వివరాలు పారదర్శకంగా, రియల్ టైమ్‌లో కనిపించేలా సిస్టమ్ బలోపేతం చెయ్యాలి. ఆలస్యాన్ని కారణం చూపి కాలేజీలు విద్యార్థులను అవమానించడం, పరీక్షలకు అనుమతించకపోవడం, సర్టిఫికెట్లను ఆపివేయడం వంటి చర్యలను నిరోధించడానికి కఠినమైన గైడ్‌లైన్స్ రూపొందించి అమలు చేయాలి. గ్రామీణ, గిరిజన, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల పెండింగ్ బకాయిలన్నీ నిర్దిష్ట గడువులో పూర్తిగా విడుదల చేయాలని, భవిష్యత్తులో ఈ పరిస్థితి రాకుండా చూసేందుకు ప్రత్యేక మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటుచేయాలని విద్యార్థులు కోరుతున్నారు. అత్యంత న్యాయమైన ఈ డిమాండ్లు కూడా పరిష్కారానికి దూరంగా ఉన్నాయి,. గత 16 నెలలుగా సాక్షాత్తు ముఖ్యమంత్రి కుమారుడు విద్యాశాఖ మంత్రిగా ఉన్నా సరే వీటిలో ఒక్క డిమాండ్ కూడా పరిష్కరించే పరిస్థితి లేకుండా పోయింది. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతంలో విద్యావ్యవస్థ పునాదిగా ఉంటుంది. మరి అటువంటి విద్యావ్యవస్థకి మన రాష్ట్రం బడ్జెట్లో 30% నిధులు కేటాయించాల్సి వస్తే కేవలం 12% నిధులు విదిలిచండం చూస్తే వారికి విద్యా వ్యవస్థ పై ఉన్న శ్రద్ధ ఏంటో అర్థమవుతుంది. పోనీ కేటాయించిన ఆ నిధులైన ఖర్చు చేస్తున్నారా అంటే అవసరానికి తగ్గట్టు వేరే శాఖలకు ఆ నిధులను మళ్లిస్తున్నారు. చదువు హక్కు! దయ కాదు. చదువుకునే విద్యార్థికి స్కాలర్‌షిప్ ఇవ్వడం అంటే రాజ్యాంగం హామీ ఇచ్చిన విద్యా హక్కును ఆచరణలో పెట్టడానికి తీసుకున్న బాధ్యత. ఆ బాధ్యతను నిర్లక్ష్యంతో నిర్వర్తించడం అంటే పేద, మధ్యతరగతి, అణగారిన వర్గాల భవిష్యత్తుతో రాజీ పడటమే. ఆంధ్రప్రదేశ్‌లో గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న స్కాలర్షిప్‌ల సమస్యను తక్షణమే పరిష్కరించాలి. ఇకనుంచి ఒక్క విద్యార్థి కూడా "డబ్బుల్లేవని" చదువు మానేయాల్సిన దుస్థితి రాకూడదు. దీనికి బాధ్యత వహించాల్సింది విద్యా శాఖ మంత్రే! గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన మొత్తాన్ని విడుదల చేయమని విద్యార్థులు అడుగుతుంటే అది విడుదల చేయకపోగా, 16 నెలల కాలంలో 3.8 వేల కోట్ల రూపాయలకు కేవలం 800 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేయడం దుర్మార్గం కాక మరేమవుతుంది. రాజ్యాంగ హక్కును నెరవేర్చే విధంగా విద్య అందరికీ అందే విధంగా పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి.

# గ్రేడ్-1కు మారిన జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం




**జంగారెడ్డిగూడెం, పతాకం న్యూస్:** జంగారెడ్డిగూడెం మునిసిపాలిటీ గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 పురపాలక సంఘంగా అప్‌గ్రేడ్ అయ్యింది. ఈ మేరకు ఏపీ మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ జీవో ఎంఎస్ నెంబర్-243 జారీచేశారు. 2011లో పట్టణంలో 48,994 జనాభా ఉండ గా మేజర్ పంచాయతీ నుంచి నగర పంచా యతీగా అప్‌గ్రేడ్ అయ్యింది. రెండేళ్లపాటు ప్రత్యేకాధికారి పరిపాలనలో వున్న తర్వాత 2013లో మొదటిసారి నగర పంచాయతీ ఎన్ని కలు జరిగాయి. మేజర్ పంచాయతీగా ఉన్నప్పు డు ఉన్న 20 వార్డులతోనే ఎన్నికలకు వెళ్లారు. మొదటి నగర పంచాయతీ చైర్‌పర్సన్‌గా టీడీపీ నుంచి బంగారు శివలక్ష్మి ఎన్నికయ్యారు. పట్టణ ఆదాయ వనరులు పెరగడం, జనాభా పెరగడంతో గ్రేడ్-2 మునిసిపాలిటీగా అప్‌గేడ్ చేయాలని అప్పటి మున్సిపల్ కౌన్సిలర్ నంబూరి రామచంద్ర రాజు బోర్డు తీర్మానంతో హైకోర్టును ఆశ్రయిం చారు. 2019లో హైకోర్టు ఆదేశాల మేరకు అప్పటి టీడీపీ ప్రభుత్వం గ్రేడ్-2 మునిసి పాలిటీగా అప్‌గ్రేడ్ చేసింది. 20 వార్డులను 29 వార్డులుగా విభజించారు. గ్రేడ్-1 మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ అవడంతో ప్రస్తుతం ఉన్న 29 వార్డులు 33 నుంచి 35 కు చేరే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రూ.20 కోట్ల బడ్జెట్‌తో రూ.15 కోట్ల ఆదాయంతో పట్టణం అభివృద్ధి చెందుతోంది. పట్టణంలో 70 వేలకు పైగా జనాభా ఉండడం, ఆదాయ వనరులు, గ్రేడ్-1 మునిసి పాలిటీకి తగినట్లుగా అన్ని అర్హతలుండడంతో ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ప్రస్తుత పాలకవర్గం 2023లో తీర్మానం చేసి మున్సిపల్ శాఖకు పంపినా అప్పట్లో ప్రత్యేక దృష్టి పెట్టలేదు. అప్పటి ఎమ్మెల్యే పెద్దగా పట్టించుకోలేదు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గ్రేడ్-2గా ఉన్న మునిసిపాలిటీని గ్రేడ్-%1 మార్చడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్రస్తుతం ఉన్న పాలక వర్గం నూతనంగా తీర్మానం చేయడానికి సుముఖత చూపక పోవడంతో 2023లో మున్సిపల్ శాఖకు పంపిన తీర్మానం ఆధారంగా ఎమ్మెల్యే రోషన్‌కుమార్ 2025 అక్టోబరులో మున్సిపల్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఇతర మంత్రులను స్థానిక టీడీపీ నాయకులతో కలిసి లేఖ అందించారు. నిత్యం ఉన్నతాధికా రులు, సంబంధిత మంత్రులతో మాట్లాడి వేగంగా అనుమతులు రావడానికి ఎమ్మెల్యే కృషి చేశారు.

జంగారెడ్డిగూడెం మునిసిపాలిటీని గ్రేడ్-1 మునిసి పాలిటీగా అప్‌గ్రేడ్ చేయడంతో పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ అ?ధ్యక్షతన స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ కృషితో గ్రేడ్ -1 మునిసి పాలిటీగా ఏర్పడడం పట్ల కూటమి నాయకులు పరిమి సత్తిపండు, నంబూరి రామచంద్రరాజు,మేకా ఈశ్వరయ్య,కొప్పాక శ్రీనివాస రావు,పెనుమర్తి రామకుమార్,బొబ్బర రాజ్‌పాల్ కుమార్, చింతల నాని, గురజాల ఉమా మహేశ్వరి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మజిల్ లాస్‌ను 'రివర్స్' చేయవచ్చా?

## నిపుణులు ఏమంటున్నారంటే!

15 ఏళ్లకే పిల్లల్లో కాళ్లు లాగడం, మెడ నొప్పులు, ఇక 50 ఏళ్లు దాటిన మహిళల్లో నడుము నొప్పులు. చేతుల్లో, కాళ్లలో బలం లేని పురుషులూ ఎందరో. వీటన్నింటికి ప్రధాన కారణం, మన కండరాలను నిర్లక్ష్యం చేయడమే అంటున్నారు నిపుణులు. ఫలితంగా మజిల్ లాస్‌ను(శాక్రోపినియా) కొనితెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో కండరాలు బలోపేతానికి ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం!



కండరాలు ఎంత బాగా ఉంటే మన మోకాళు , కీళ్లు అంత బలంగా ఉంటాయి. జాయింట్లకు మజిలే సపోర్టింగ్ సిస్టమ్‌లా పనిచేస్తుంది. ఈ క్రమంలో మోకాళ్ల పైనున్న మజిల్ బలం తగ్గితే మోకాళ్ల నొప్పులు, అరుగుదల వంటి సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. ఇంతటి కీలకమైన కండరాలను కాపాడుకోవడం, పెంచుకోవడం, బలోపేతం చేసుకోవడం వంటివి చేయాలని వివరిస్తున్నారు. కానీ, శారీరక శ్రమ, కసరత్తు, పోషకాహార లేమి కారణంగా వయసుతో సంబంధం లేకుండా, కండరాల సమస్యలు వెంటాడుతున్నాయని తెలియజేస్తున్నారు.

సహజంగా 20-30 ఏళ్ల మధ్య కండరాల పెరుగుదల అత్యున్నతంగా ఉంటుంది. 30 ఏళ్ల నుంచి మజిల్‌లాస్ మొదలవుతుంది. 30-40 పదేళ్లలో 3-5 శాతం. 40-50 పదేళ్లలో 3-8 శాతం. 50 ఏళ్ల నుంచి ఏటా 1-2 శాతం.

60 ఏళ్ల తర్వాత మజిల్‌లాస్ మరీ వేగంగా ఉంటుంది. ఎలాంటి కసరత్తులు చేయకుండా, జాగ్రత్తలు పాటించకపోతే 70 ఏళ్లు వచ్చే సరికి 25-30 శాతం మజిల్ లాస్ అవుతుంది.

కండరాలను నిర్మించడంలో జెనెటిక్స్ కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. కొంతమందిలో కండరాల పెరుగుదల ఇతరుల కంటే వేగంగా, మరికొందరిలో నెమ్మదిగా ఉండొచ్చని సూచిస్తున్నారు.

30 ఏళ్ల తర్వాత కండర ద్రవ్యరాశి సహజంగా తగ్గుతుంది. తిరిగి శక్తిని, బలాన్ని పొందడం కష్టమవుతుంది

గాయం ప్రభావిత ప్రాంతాన్ని ఎక్కువ కాలం ఉపయోగించకపోతే కండరాల క్షీణతకు దారితీస్తుంది.

క్యాన్సర్, మూత్రపిండాల వ్యాధి, శ్వాసకోశ వ్యాధులు కండరాల క్షీణతకు కారణమవుతాయి.

కండరాలను క్రమం తప్పక వినియోగించకపోతే అవి క్షీణిస్తాయి. 8 నుంచి 12 వారాలపాటు క్రియారహితంగా ఉంటే గణనీయమైన కండరాల నష్టాన్ని ఎదుర్కోవాల్సిందే.

మజిల్‌లాస్‌ను రివర్స్ చేయవచ్చు. ఒకసారి తగ్గిన మజిల్‌ను ఏ వయసులోనైనా మళ్లీ పెంచుకోవచ్చు. డైట్?లో ప్రొటీన్ కచ్చితంగా ఉండేలా చూసుకోవాలి. కేజీకి కనీసం 1.2 గ్రామ్?ల ప్రొటీన్ తప్పనిసరి. జిమ్‌లో బాగా అగ్రెసివ్‌గా వర్కవుట్లు చేసి, హెవీ వెయిట్లు లిఫ్ట్ చేసే వారైతే కేజీకి కనీసం 1.5 నుంచి 1.8 గ్రామ్?ల? ప్రొటీన్ తీసుకోవాలి. స్ట్రెంథ్ ట్రైనింగ్ తీసుకునే వాళ్లు రాత్రిళ్లు కచ్చితంగా 7-8 గంటలు నిద్రపోవాలి. శిక్షణలో మైక్రోటెయిర్ అయిన మజిల్ నిద్రలో రిపేరై, తిరిగి పెరుగుతాయి. చివరగా ఇది అవసరమైతేనే మెగ్నీషియంతో పాటు డి విటమిన్?ను సప్లిమెంట్?గా తీసుకోవచ్చు- డాక్టర్ పిన్నమనేని ప్రశాంత్, ఆర్థోపెడిక్ సర్జన్

మజిల్‌ని మనం పెంచకపోతే పెరగదం టున్నారు నిపుణులు. కండరాలను ఏ వయసులోనైనా పెంచుకోవచ్చని చెబుతున్నారు. ఇందుకోసం జీవితకాల కసరత్తు, ప్రొటీన్ డైట్ తప్పనిసరని సూచిస్తున్నారు.

ప్రొటీన్ కోసం చికెన్, చేపలు, గుడ్లు, పాలు, బీన్స్, చిక్కుళ్లు, తృణధాన్యాలు, సోయా ఉత్పత్తులు తీసుకోవాలి. బాదం, పిస్తా, నట్స్ తీసుకోవడం వల్ల మంచి హెల్దీ ఫ్యాట్ అందుతుంది. ఇది మజిల్ రికవరికీ సహాయపడుతుంది. మినరల్స్, విటమిన్ల కోసం పండ్లు తీసుకోవాలి.

మెంతులు, గుడ్లు, పాలు, చికెన్, చేపలు, రాగులు వీటిలో కాల్షియం కంటెంట్ ఎక్కువ ఉంటుంది. ఇది ఎముకలకు ఉపయోగకరం.

ఆల్కహాల్‌కు దూరంగా ఉండాలి. చక్కెర పూర్తిగా తగ్గించగలిగితే మంచిది. వీటిని తీసుకుంటే మజిల్‌ని బ్రేక్ చేస్తాయి.

డి విటమిన్ కోసం కొద్ది సేపు ఎండలో ఉండాలి. అవకాడో, పుట్టగొడుగుల్లోనూ విటమిన్ డి ఉంటుంది.

కండరాల పెరుగుదల నిద్రలోనే జరుగుతుంది. నిద్రలో శరీరం కండరాల కణజాలాన్ని మరమ్మత్తు, పునరుత్పత్తి చేస్తుంది. కాబట్టి, 7-8 గంటల నిద్ర తప్పనిసరి.

మహిళల్లో పీరియడ్స్ ఆగిపోయి మెనోపాజ్ వచ్చాక వారిలో కాల్షియం స్థాయిలు బాగా తగ్గిపోయి ఎముకల్లో బలం తగ్గుతుంది. ఆ ఎముకల బలం కోసం మహిళలు కచ్చితంగా స్ట్రెంథ్ ట్రైయినింగ్ చేయాలి.

# ఏ స్కిన్ వారు ఏ ఫేస్‌వాష్ వాడాలంటే..



ఒక్కొక్కరి స్కిన్ ఒక్కోలా ఉంటుంది. కొందరికి డ్రై స్కిన్ ఉంటే కొందరికి ఆయిల్ స్కిన్ ఉంటుంది. అయితే మనం ముఖానికి ఏ ప్రొడక్ట్సను ఉపయోగించిన మన స్కిన్ బట్టి మనం ప్రొడక్ట్సను ఉపయోగించడం మంచిది. లేదు అంటే స్కిన్ డామేజ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. అయితే మన ముఖం పై ఏమైనా క్రీములు వంటివి ఉంటే తొలగించడానికి క్లెన్సర్ బాగా ఉపయోగపడుతుంది. సులువుగా అది చర్మంపై ఉండే మట్టి మొదలైన వాటిని తొలగిస్తుంది. అయితే ఇప్పుడు డెర్మటాలజిస్ట్ మనకి కొన్ని విషయాలు చెప్పారు. కాబట్టి మీరు వాడే ప్రొడక్ట్సని కాసేపు పక్కన పెట్టి ఇక్కడ ఎటువంటి వాటిని ఉపయోగించాలో తెలుసుకోండి. ఇప్పుడు మనకి మంచి సొల్యూషన్ ఇచ్చారు. కాబట్టి ఇవి బాగా ఉపయోగపడతాయి దీని వల్ల మంచి బెనిఫిట్స్ కలుగుతాయి. పైగా సైడ్ ఎఫెక్ట్స్ లాంటివి ఏమీ రావు.మీ ముఖానికి ఎటువంటి ఫేస్ వాష్ ఉపయోగించాలి అనేది కూడా మీకు క్లారిటీ వచ్చేస్తుంది. అలానే ఇక్కడ ఏ చర్మం వాళ్ళు ఎటువంటి ఫేస్ వాష్ ఉపయోగించాలనేది చెప్పడం జరిగింది. మరి మీరు కూడా వీటి కోసం తెలుసుకోవాలంటే దీని కోసం పూర్తిగా చూసేయండి. మన చర్మాన్ని బట్టి మనం ప్రొడక్ట్స్ ను ఉపయోగించాలి. ముఖ్యంగా చాలా మంది వివిధ రకాల ఫేస్ వాష్ లను ట్రై చేస్తూ ఉంటారు. కానీ దాని వల్ల మీకు తెలియకుండానే ఇబ్బందులకు గురవుతూ ఉంటారు. అందుకని మీ చర్మాన్ని బట్టి మీరు ప్రొడక్ట్స్ ని ఎంచుకోవడం చాలా ముఖ్యం ఇది గుర్తు పెట్టుకోండి. మీ చర్మానికి ఎటువంటి ఫేస్ వాష్ ఉపయోగించాలి అనేది ఇప్పుడు తెలుసుకోండి.ఫేస్ వాష్ ను ఉపయోగించడం వల్ల ఏమవుతుంది అంటే ముఖం మీద ఉండే దుమ్ము, ధూళి వగైరా వాటిని తొలగించొచ్చు. మీ చర్మానికి ఎటువంటి ఫేస్ వాష్‌లు పడతాయి అనేది ఇప్పుడు నీకు తెలుస్తుంది. ఇక్కడ డెర్మటాలజిస్ట్ డ్రై స్కిన్, ఆయిల్ స్కిన్ ఇలా విభజించి క్లుప్తంగా చెప్పడం జరిగింది.ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వాటి మీద ఒక లుక్ వేసేయండి. దీనితో నీకు పూర్తి క్లారిటీ వస్తుంది. డ్రై స్కిన్ ఉన్న వాళ్ళు ఈ జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. వీటి వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. పైగా మీకు ఏ ప్రొడక్ట్స్ వాడొచ్చు తెలుస్తుంది. డ్రై స్కిన్ వాళ్లకి చర్మం ఎర్రగా, ఇరిటేషన్ గా ఉండడం సహజం. అయితే అటువంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ వాష్ ను ఉపయోగించాలి అనే విషయానికి వస్తే... ఈ స్కిన్ టైప్ వాళ్ళు తక్కువ నురగ వచ్చేది మరియు మిల్క్ టెక్చర్ తో కూడినది వాడండి. వీటిని ఎంచుకోవడమే ముఖ్యం. ఎందుకంటే వాళ్ళకి ఇవే పడతాయి. కాబట్టి అటువంటి వాటిని ఎంచుకోండి. అలానే మీరు వాడే ఫేస్ వాష్ లో తప్పకుండా అలోవెరా ఎక్స్ట్రాక్ట్ ఉండేట్టు చూసుకోండి. ఎందుకంటే వీటి వల్ల మీ చర్మం బాగుంటుంది. అలాగే ప్రతి రోజు మీరు రెండు సార్లు ఫేస్ వాష్ ఫేస్ ని శుభ్రంగా ఉంచుకోండి. అయితే ప్రతి రోజూ ఉదయం మీరు నిద్ర లేవ గానే ఫేస్ వాష్ తో మీ ఫేస్ ని శుభ్రంగా ఉంచడం. అలానే రాత్రి మీరు నిద్ర పోయేటప్పుడు కూడా మీ ఫేస్ ని ఫేస్ వాష్ తో శుభ్రంగా ఉంచుకోవడం మంచిది. ఇలా చేయడం వల్ల మీకు మంచి ఫలితం కనబడుతుంది. పైగా మీకు ఎటువంటి ఇబ్బందులు కూడా ఉండవు కాబట్టి ఈ టిప్స్ ని మీరు అనుసరించడం చాలా ముఖ్యం.

కాంబినేషన్ స్కిన్ వుండే వాళ్ళ కోసం ఇక్కడే కొన్ని టిప్స్ ఉన్నాయి. వాటిని మీరు చూసేయండి. మీకు ఒకవేళ కాంబినేషన్ స్కిన్ ఉంది అంటే మీకు టీ జోన్ ఉన్నట్టు. అంటే నుదిటి మీద మరియు ముక్కు మీద ఆయిలీగా ఉండటం మరియు మీ చీక్స్ మీద డ్రై గా ఉండటం జరుగుతుంది.దానినే కాంబినేషన్ స్కిన్ అంటారు. అయితే ఇటువంటి వాళ్లు ఏ ప్రొడక్ట్స్ ఉపయోగించాలి..?, ఏ ప్రొడక్ట్స్ ఉపయోగించడం వల్ల మీ చర్మం బాగుంటుంది..?, ఏ ఫేస్ వాష్ ఉపయోగించడం వల్ల వాళ్ళకి మంచి కలుగుతుంది..? అనేది ఇప్పుడు చూడండి.

ఈ కాంబినేషన్ స్కిన్ ఉన్న వాళ్లు క్లియర్, జెంటిల్ మరియు నురగ తో కూడిన ఫేస్ వాష్ ను ఉపయోగించడం మంచిది అని నిపుణులు చెబుతున్నారు. అలానే మైల్డ్ కెమికల్ ఎక్స్‌ఫ్లోషన్ ఉన్న వాటిని ఉపయోగించాలి. అంటే ఏ హెచ్ మరియు బీ హెచ్ లాంటి వాటిని తీసుకోండి.

# ప్రపంచ వ్యాప్తంగా అమెజాన్ కార్మికుల ఉద్యమబాట




**వాషింగ్టన్ :** అమెజాన్ కార్మికులు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించారు. 'మెక్ అమెజాన్ పే' పేరుతో 30కి పైగా దేశాల్లో కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మెలు, నిరసనలతో కదంతొక్కారు. అమెజాన్ విధానాలకు వ్యతిరేకంగా యుఎన్ఐ గ్లోబల్ కార్మిక సంఘం, మానవ హక్కుల సంస్థలు, పర్యావరణ వేత్తలు బ్లాక్ ఫ్రైడే (శుక్రవారం) నుంచి సైబర్ మండే (సోమవారం) వరకూ నిరసనలకు పిలుపునిచ్చారు. ఈ నిరసనల్లో వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ పిలుపులో భాగంగా భారత్‌లో వివిధ రాష్ట్రాల్లోని 20 నగరాల్లో అమెజాన్ గిడ్డంగి కార్మికులు, గిగ్ వర్కర్లు రోడ్డెక్కారని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించామని అమెజాన్ ఇండియన్ వర్కర్స్ యూనియన్ తెలిపింది. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే జర్మనీలోని అమెజాన్ సంస్థలో 3 వేల మంది కార్మికులు సమ్మె నిర్వహించారు. స్పెయిన్‌లో ఆ సంస్థ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అమెరికా అంతటా నిరసనలు జరిగాయి. డెన్మార్క్, గ్రీస్, యునైటెడ్ కింగ్‌డమ్, పోలాండ్, లక్సెంబర్గ్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, ఇండోనేషియా వంటి అనేక దేశాల్లో నిరసన ప్రదర్శనలతో పాటు సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రొగ్రెసివ్ ఇంటర్నేషనల్ పొలిటికల్ ఆర్గనైజేషన్ కో-ఆర్డినేటర్ డేవిడ్ అడ్లర్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను అమెజాన్ కాలరాస్తుందని, అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రమాణస్వీకారానికి నిధులు సమకూర్చుతుందని కానీ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఐసిఇ దాడుల నుండి పాలస్తీనియన్లను అణచివేత వరకూ అమోజాన్ సాంకేతికతను ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. కంపెనీ ఉత్పాదక పెరిగిపోతుందని, దానితో కఠినమైన పరిస్థితులు తలెత్తాయని ఆయన వివరించారు. దీంతో కార్మికులు బలవంతంగా సంక్షోభంలోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవం, భద్రత లేదని, అనారోగ్యంతో వరుసగా మూడు రోజులు సెలవు పెడితే ఉద్యోగం నుండి తొలగిస్తున్నారని తెలిపారు.

# సహారా రిఫండ్ ప్రక్రియకు ఇంత జాప్యమేల?






**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** సహారా గ్రూప్ తమ ఆప్షనల్లి ఫుల్లీ కన్వర్టిబుల్ డిబెంచర్ల ద్వారా సేకరించిన నిధులను తిరిగి చెల్లించే అంశం దీర్ఘకాలిక వివాదంగా మారింది. భారత్‌లో సాగుతున్న సంక్లిష్ట ఆర్థిక వివాదాలలో ఇది అత్యంత ప్రధానమైనది. సుప్రీంకోర్టు అనేకసార్లు జోక్యం చేసుకున్నప్పటికీ, సహారా పథకాలలో ముఖ్యంగా సహకార సంఘాల ద్వారా పెట్టుబడి పెట్టిన కోట్లాది మంది ప్రజలు తమ డబ్బు ఎప్పుడు వస్తుందో ఇప్పటికీ తెలియక ఆందోళనలో ఉన్నారు. ఈ వివాదం దాదాపు దశాబ్దం క్రితం ప్రారంభమైంది. సహారా గ్రూప్ తమ ఓఎఫ్‌సిడి లు హైబ్రిడ్ ఇన్‌స్ట్రుమెంట్స్ అని, అవి సెబీ పరిధిలోకి కాకుండా కంపెనీల రిజిస్ట్రార్ పరిధిలోకి వస్తాయని వాదించింది. తాము ఇప్పటికే ఆర్‌ఓసి అనుమతి తీసుకుని, అవసరమైన పత్రాలను సమర్పించి బాండ్లు జారీ చేశామని సహారా పేర్కొంది. కానీ సెబీ దీనిని అంగీకరించలేదు. సహారా కంపెనీలు బాండ్ల జారీని ఆపి, పెట్టుబడిదారులకు డబ్బు తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని సహారా కోర్టులో సవాలు చేయడంతో కేసు చివరకు సుప్రీంకోర్టుకు చేరింది. 2012 జూన్‌లో జరిగిన తుది విచారణ సమయంలో, సహారా 93 శాతం పెట్టుబడిదారులకు ఇప్పటికే చెల్లింపులు పూర్తయ్యాయని, మొత్తం రూ. 23,500 కోట్లు తిరిగి ఇచ్చిందని తెలిపింది. ఇంకా సుమారు రూ. 2,260 కోట్లు మాత్రమే బాకీ ఉన్నాయని, అయితే ఇప్పటికే రూ. 12,000 కోట్లను కోర్టు ఆదేశాల మేరకు జమచేశామని, వడ్డీలతో అది రూ. 16,000 కోట్లకు పెరిగిందని తెలిపింది. 2012 ఆగస్టులో సుప్రీంకోర్టు తుది ఉత్తర్వు ఇచ్చేటప్పటికి మెజారిటీ పెట్టుబడిదారులకు తాము చెల్లింపులు పూర్తి చేశామని, ఇప్పుడే మళ్లీ డబ్బు చెల్లించడం "ఒకే బాధ్యతపై రెండోసారి చెల్లింపు" అవుతుందని సహారా వాదించింది. ఇదిలా ఉండగా, సెబీ 144 కంటే ఎక్కువ పత్రికల్లో నాలుగు సార్లు ప్రకటనలు ఇచ్చి పెట్టుబడిదారులను రిఫండ్ కోసం దరఖాస్తు చేయమని పిలుపునిచ్చింది. అయినప్పటికీ చాలా కొద్ది మంది మాత్రమే ముందుకు వచ్చారు. 2014 అక్టోబరు నాటికి కేవలం 4,600 మంది మాత్రమే రిఫండ్ దరఖాస్తులు చేశారు. సెబీ వద్ద ఉన్న రూ. 16,000 కోట్లలో కేవలం రూ. 64 కోట్లు మాత్రమే తిరిగి చెల్లించగలిగింది. ఇది రిఫండ్ ప్రక్రియలోని లోపాలపై ప్రశ్నలు రేకెత్తించింది. సహారా మాత్రం తాము చాలా మందికి నేరుగా డబ్బు ఇచ్చేశామని, సెబీ వద్ద ఉన్న రికార్డులు సరికాదని వాదించింది. బ్యూరోక్రసీ కూడా ఈ ప్రక్రియను మరింత క్లిష్టం చేసింది. 2013లో సహారా మూడు కోట్లకుపైగా అప్లికేషన్ ఫారాలు, రెండు కోట్ల రిడంప్షన్ ఓచర్లు ఉన్న 127 లారీలను సెబీ కార్యాలయానికి పంపింది. అయితే అవి కార్యాలయ సమయం తర్వాత రావడంతో సెబీ రెండో విడత డాక్యుమెంట్లను స్వీకరించలేదు. చాలా రికార్డులు అసంపూర్ణంగా ఉండటంతో పెట్టుబడిదారుల నిజమైన వివరాలను నిర్ధారించడం కష్టమైంది. సహారా మాత్రం 95 శాతం పెట్టుబడిదారులకు తాము ఇప్పటికే చెల్లించినట్టు మళ్లీ చెబుతోంది.

ఇన్ని సమస్యల మధ్య, ఇటీవల కొంత పురోగతి కనిపించింది. 2023లో సుప్రీంకోర్టు సెబీ సహారా రిఫండ్ అకౌంట్‌లోని రూ. 5,000 కోట్లను సహారా సహకార సంఘాల పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించేందుకు కేంద్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ కు బదిలీ చేయాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నడుస్తున్న ఈ ప్రక్రియలో కొంతమంది పెట్టుబడిదారులు డబ్బు పొందారు. 2025 జూలై నాటికి 27 లక్షల మందికి పైగా పెట్టుబడిదారులకు రూ. 5,000 కోట్లకుపైగా చెల్లించారు. అయితే మరో 1.08 కోట్ల మంది ఇంకా వేచి ఉన్నారు.సహారా సహకార సంఘాల పెట్టుబడిదారుల కోసం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. చిన్న పెట్టుబడిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని హామీ ఇచ్చింది. రిఫండ్ ప్రక్రియ క్లిష్టతను దృష్టిలో పెట్టుకుని సుప్రీంకోర్టు గడువును డిసెంబర్ 2025 వరకు పొడిగించింది. అయితే సమస్య ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. సహారా వివిధ పథకాల ద్వారా సేకరించిన మొత్తం రూ. 25,000 కోట్లకు పైగానే ఉంది. సెబీ వద్ద ఉన్న ఈ నిధుల్లోనూ ఇప్పటి వరకు 20,000 కంటే తక్కువ రిఫండ్ దరఖాస్తులు మాత్రమే అందాయి. అసంపూర్ణ వివరాలు, ధృవీకరించలేని ఫారాలు, స్పందన రాని పెట్టుబడిదారులు వంటి సమస్యలతో చాలా దరఖాస్తులు మూసివేశారు. దీంతో అసలు పెట్టుబడిదారుల అందరికీ నిజంగా డబ్బు చేరుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సహారా స్థాపకుడు సుబ్రత రారు మరణం తర్వాత, సెబీ వద్ద మిగిలి ఉన్న రూ. 25,000 కోట్ల భవితవ్యంపై ప్రశ్నలు మరింత పెరిగాయి. కొంతమంది పెట్టుబడిదారులు డబ్బు పొందినా, పెద్ద భాగం పెట్టుబడిదారులు ఇప్పటికీ నెమ్మదిగా సాగుతున్న ఈ ప్రక్రియలో ఇరుక్కుపోయారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఈ మొత్తం రిఫండ్ వ్యవస్థను పర్యవేక్షిస్తూనే ఉంది. అయితే ప్రధాన ప్రశ్న మాత్రం ఇంకా అలాగే ఉంది. అదే 'మిగిలిన పెట్టుబడిదారుల డబ్బు ఎప్పుడు తిరిగి వస్తుంది' ? అన్నది!




# సౌతాఫ్రికాపై రోహిత్, విరాట్ ట్రాక్ రికార్డ్.. ఎవరెన్ని సెంచరీలు బాదారంటే?



స్వదేశంలో సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్ కోల్పోయిన భారత్, ఈసారి వన్డే సిరీస్ ఎలాగైనా నెగ్గాలన్న పట్టుదలతో ఉంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం రాంచీ వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఇరుజట్ల ఆటగాళ్లు ఇప్పటికే రాంచీకి చేరుకొని ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. ఈ క్రమంలో అభిమానుల ఎదురుచూపులన్నీ స్టార్లు రోహిత్ శర్మ- విరాట్ కోహ్లీ బ్యాటింగ్?పైనే ఉన్నాయి. మరి వన్డే ఫార్మాట్‌లో ఈ ఇద్దరి గణాంకాలు ఎలా ఉన్నాయో తెలుసా? ఇప్పుడున్న భారత జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అత్యంత సీనియర్లు. అంతేకాదు, గతంలో ఈ ఇద్దరూ భారత జట్టును అంతర్జాతీయ వన్డేల్లో కెప్టెన్?గా నడిపించిన వాళ్లు కూడా. దీంతో వీళ్లపై అభిమానులు భారీగానే అంచనాలు పెట్టుకున్నారు. ఇటీవల ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో ప్రదర్శన రిపీట్ చేయాలని ఆశిస్తున్నారు.

వన్డే ఫార్మాట్‌లో సఫారీ జట్టుపై విరాట్ కోహ్లీకి సూపర్ ట్రాక్ రికార్డ్ ఉంది. దక్షిణాఫ్రికాతో ఇప్పటివరకు కోహ్లీ మొత్తం 31 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. అందులో 29 ఇన్నింగ్స్‌లలో 65.39 సగటుతో 1504 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలు ఉండడం విశేషం.ఈ జట్టుపై విరాట్ అత్యుత్తమ స్కోరు 160 నాటౌట్. దీంతో ఈ సిరీస్‌లోనూ విరాట్ రఫ్ఫాడిం చాలని ఆశిస్తున్నారు.విరాట్‌తో పోల్చితే సౌతాఫ్రికాపై రోహిత్‌కు ఘనమైన రికార్డ్ ఏమీ లేదు. రోహిత్ ఇప్పటివరకు సౌతాఫ్రికాతో మొత్తం 26 వన్డేలు ఆడాడు. ఇందులో 25 ఇన్నింగ్స్‌ల్లో 33.58 సగటుతో 806 పరుగులే చేశాడు. 3 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. 150 పరుగులు సౌతాఫ్రికాపై హిట్ మ్యాన్ టాప్ స్కోరు. అయితే ఈ గణాంకాలు మరీ పేలవమైనవేమీ కాదు. అలాగే రోహిత్ గతనెల ఆసీస్ పర్యటనలో అదిరే ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికైనందున, అదే ఫామ్ కొనసాగించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ సిరీస్ కోసం రోహిత్- విరాట్ ఇప్పటికే ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. నెట్స్‌లో తీవ్రంగా చెమటోడుస్తున్నారు.

దీనికి సంబం ధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా రోహిత్ మరింత సన్నబడ్డాడు. స్లిమ్‌గా ఫుల్ ఫిట్‌గా కనిపిస్తున్నాడు. అటు విరాట్ కూడా నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నాడు. సిరీస్‌లో తొలి వన్డే నవంబర్ 30న జార్ఖండ్ రాంచీలోని జేఎస్‌సీఏ ఇంటర్నేషనల్ స్టేడి యం కాంప్లెక్స్‌లో జరుగుతుంది. డిసెంబర్ 3న న్యూ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇం టర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో రెండో మ్యాచ్ జరగనుంది. ఇక మూడో మ్యాచ్ డిసెంబర్ 6న విశాఖపట్నంలో ఉండనుంది.

**భారత వన్డే జట్టు:** రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కెఎల్ రాహుల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ధ్ కృష్ణ

# క్రీజులో పాతుకుపోయే ద్రావిడ్, లక్ష్మణ్ వంటి ఆటగాళ్లు లేకుండా పోయారు: కపిల్ దేవ్



టెస్టుల్లో బ్యాటింగ్ అంటే క్రీజులో పాతుకుపోవడమని, రాహుల్ ద్రావిడ్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి బ్యాటర్లు ఇప్పుడు కరువయ్యారని మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ అన్నాడు. ప్రస్తుతం టీ20లు, వన్డే మ్యాచ్‌లు ఎక్కువగా ఆడుతుండటంతో బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌లపై బౌలర్లు సంధించే బంతులను ఎదుర్కొనే అవకాశాలు బ్యాటర్లకు తక్కువగా వస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డాడు.స్పిన్, పేస్‌కు అనుకూలించే పిచ్‌లపై బ్యాటర్లు ఓపికతో ఆడాలని, ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండాలని కపిల్ దేవ్ సూచించాడు. స్పిన్, పేస్‌ను సమర్థంగా ఎదుర్కోవాలంటే ఎంతో నైపుణ్యం అవసరమని ఆయన అన్నాడు. టర్న్, బౌన్స్ ఎక్కువగా ఉండే పిచ్‌లపై బ్యాటింగ్ చేయడం కష్టమని, ఫుట్ వర్క్ అనేది కీలక పాత్ర పోషిస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నాడు.

రిషబ్ పంత్ విషయానికి వస్తే అతను సహజసిద్ధమైన మ్యాచ్ విన్నర్ అని కపిల్ దేవ్ అన్నాడు. అతడిని డిఫెన్స్ ఆడమని కోరలేమని, పంత్ సిక్సులు, ఫోర్లతో విరుచుకుపడి ప్రత్యర్థి జట్టును కలవరపాటుకు గురిచేయగల సమర్థుడని ఆయన ప్రశంసించాడు. అలాంటి నైపుణ్యం ఉన్న అతడికి నెమ్మదిగా ఆడి 100 బంతుల్లో ఇరవై పరుగులు చేయమని చెప్పలేమని కపిల్ దేవ్ స్పష్టం చేశాడు.




# మహేశ్–రాజమౌళి సినిమాకు టైటిల్ చిక్కులు.. పేరు మార్పు?



సూపర్ స్టార్ మహేశ్ బాబు, ప్రముఖ ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రంపై ఓ ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాకు ఇటీవల మేకర్స్ 'వారణాసి' అనే పేరును ఖరారు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు ఈ టైటిల్ విషయంలో ఓ చిన్న చిక్కు వచ్చిపడినట్లు, దానికి పరిష్కారంగా తెలుగులో పేరు మార్చనున్నట్లు తెలుస్తోంది.

వివరాల్లోకి వెళితే... 'వారణాసి' అనే టైటిల్‌ను ఇప్పటికే తెలుగులో మరో నిర్మాణ సంస్థ రిజిస్టర్ చేయించింది. రామభక్త హనుమా క్రియేషన్స్ బ్యానర్‌పై సీహెచ్ సుబ్బారెడ్డి దర్శకత్వంలో ఇదే పేరుతో ఓ చిన్న సినిమాను గతంలోనే ప్రకటించారు. దీంతో రాజమౌళి సినిమాకు తెలుగులో ఇదే టైటిల్ వాడటంపై సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఓ కొత్త ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. తెలుగు వెర్షన్‌కు 'రాజమౌళి వారణాసి' అనే టైటిల్‌తో సినిమాను విడుదల చేయాలని భావిస్తున్నారట. ఇతర భారతీయ, అంతర్జాతీయ భాషల్లో మాత్రం యథావిధిగా 'వారణాసి' పేరుతోనే రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

ఇలాంటి టైటిల్ వివాదాలు రావడం కొత్తేమీ కాదు. గతంలో మహేశ్ బాబు 'ఖలేజా' సినిమా టైటిల్‌పై వివాదం రావడంతో దాన్ని 'మహేశ్ ఖలేజా'గా మార్చారు. ఇటీవలే శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన చిత్రానికి కూడా 'కుబేర' టైటిల్‌పై సమస్య తలెత్తడంతో 'శేఖర్ కమ్ముల కుబేర'గా విడుదల చేశారు. ఇప్పుడు అదే తరహాలో రాజమౌళి సినిమా టైటిల్‌ను కూడా మార్చనున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

అయితే, ఈ వార్తలపై ఇప్పటివరకు చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇందులో నిజమెంతో తెలియాలంటే కొంతకాలం వేచి చూడాల్సిందే. ఈ చిత్రంలో మహేశ్ బాబు రుద్ర పాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంకా చోప్రా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 2027లో ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# జనవరి 9న విడుదల కానున్న 'జననాయగన్'



దళపతి విజయ్ నటిస్తున్న 'జననాయగన్' సినిమా వచ్చే సంక్రాంతికి విడుదల కానుంది. ప్రచార కార్యక్రమాల షెడ్యూల్‌ను చిత్ర యూనిట్ ఫైనల్ చేసింది. త్వరలోనే సినిమా ట్రైలర్ విడుదల కానుంది. డిసెంబర్ 5, 6 తేదీల్లో సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నట్లుగా సమాచారం. డిసెంబర్ 27న మలేషియాలో ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నారు. అదే రోజున గ్రాండ్ మ్యూజిక్ కాన్సర్ట్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక సినిమా విడుదల విషయానికి వస్తే జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. విజయ్ కెరీర్‌లో ఇదే చివరి సినిమా కావొచ్చన్న ప్రచారం నేపథ్యంలో 'జననాయగన్' పై అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఇప్పటికే సోషల్ మీడియాలో సినిమా పేరు విపరీతంగా ట్రెండ్ అవుతోంది.




## అనుకోకుండా వచ్చిన ఆఫర్..

# నా జీవితాన్నే మార్చేసింది: కృతి శెట్టి



'ఉప్పెన' చిత్రంతో తొలి సినిమాకే ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన నటి కృతి శెట్టి, తాను సినీ రంగంలోకి అనుకోకుండా ఎలా అడుగుపెట్టిందీ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఒకప్పుడు వరుస ఆఫర్లతో దూసుకెళ్లిన ఆమె, ప్రస్తుతం ఫ్లాపులతో సతమతమవుతూ తమిళ చిత్రాలపై దృష్టి సారించారు.

తన కెరీర్ ఆరంభం గురించి కృతి మాట్లాడుతూ... "నేనొక కమర్షియల్ యాడ్ ఆడిషన్ కోసం స్టూడియోకి వెళ్లాను. ఆడిషన్ తర్వాత నన్ను తీసుకెళ్లడానికి నాన్న రావాల్సి ఉండగా, ఆయనకు కాస్త ఆలస్యమైంది. ఆ ఖాళీ సమయంలో పక్కనే ఉన్న మరో స్టూడియోలోకి వెళ్లాను. అక్కడ ఒక సినిమా ఆడిషన్స్ జరుగుతున్నాయి. నన్ను చూసిన యూనిట్ సభ్యులు సినిమాల్లో నటిస్తావా? అని అడిగారు. ఏం చెప్పాలో తెలియక మా అమ్మ నంబర్ ఇచ్చి వచ్చేశాను. వాళ్లు అమ్మకు ఫోన్ చేసి ఆడిషన్‌కు పిలిచారు. అలా అనుకోకుండా నాకు 'ఉప్పెన' సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది. అంతా ఓ కలలా జరిగిపోయింది" అని వివరించారు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**